సంపుటం 18 సంచిక 66 రిజిస్టర్ నెం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

16—3—1960 హైదరాబాదు బుధవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 6 పేజీలు 7 నయాపైసలు

సహకార సేద్యంపై తీర్మానం విరమణ

ఏలూరు, మార్చి 15. ఆంధ్రప్రదేశ్ సహకార మహాసభలో సహకార సేద్యాన్ని గురించి హైదరాబాద్ కేంద్ర సహకార సంఘాధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్నారు ప్రతిపాదించిన అధికార తీర్మానాన్ని డెలిగేట్లలో అధిక సంఖ్యాకుల ప్రాతికూల్యంవలన విరమించుకోవలసి వచ్చింది. వ్యక్తిగత హక్కులుపోకుండా సహకార సేద్యాన్ని ప్రవేశపెట్టాలని ఆ తీర్మానంలో ఉంది. శ్రీ అన్నయ్యారెడ్డి అధ్యక్షత వహించిన యీ సభకు కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రమంతటి నుండీ ప్రతినిధులు హాజరయినారు. కొన్ని ముఖ్య తీర్మానాలు ఆమోదించబడినవి.

తృతీయ పంచవర్ష ప్రణాళికా స్వరూపం

న్యూఢిల్లీ, మార్చి 15: జాతీయాభివృద్ధి కౌన్సిల్ మార్చి 18, 19 తేదీలలో యిచ్చిన సమావేశమై తృతీయ పంచవర్ష ప్రణాళిక స్వరూపాన్ని గురించి చర్చిస్తుంది. అందులో ముఖ్యమైనది దీర్ఘకాలిక ఆర్థికవిధానపు ప్రధానాంశాలకు సంబంధించినది. ఈ విషయమై చర్చించేటప్పుడు తమ తమ అభిప్రాయాల్ని తెలపడానికి రాష్ట్రాల ప్రతినిధులు పిలవబడుతారు. రు. 8950 కోట్ల ప్రణాళికకు డబ్బు పెట్టుబడి పెట్టేనిమిత్తం పోటుబడ్జెట్‌లను తగ్గించి, పన్నుల్ని అధికం చేయాలని నిర్ణయించబడింది. తృతీయ ప్రణాళికలో సు. 1500 కోట్ల కొత్త పన్నులు విధించాలని నిర్ణయించబడింది.

పరిశ్రమల స్థాపన విషయంలో ఆంధ్రప్రదేశ్‌పట్ల కేంద్ర నిర్లక్ష్యం

ప్రజాభ్యుదయానికి ప్రభుత్వ పథకాలు

అమలులో డి. సి. సి. అధ్యక్షులు, జిల్లా పరిషత్తు కాంగ్రెసు నాయకులు పూర్తిగా సహకరించాలని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీనరోత్తమరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 15

జిల్లా పరిషత్తులలోని కాంగ్రెసు పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుల సమావేశం మొన్న గాంధీభవనంలో జరిగింది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాకల నరోత్తమరెడ్డి, (ఎం.పి.) అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి హాజరయిన వారిలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. బసవరాజు ఉన్నారు.

ముందుగా శ్రీ నరోత్తమరెడ్డి ప్రసంగిస్తూసంస్థను పటిష్ఠంచేయడానికి పూర్తి సహకార మివ్వాలని అక్కడి వారికి విజ్ఞప్తి చేశారు. ప్రజాభ్యుదయానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యకలాపాల విషయమై పూర్తిగా సహకరించి తమ తమ ప్రాంతాలలో వారు చేస్తున్న కృషికిగాను ఆయన జిల్లా పరిషత్తుల నాయకుల్ని, డి.సి.సి. అధ్యక్షుల్ని అభినందించారు. ఇక ముందు కూడ యిట్టి ఉత్సాహం కొనసాగగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

సంస్థాగత వ్యవహారాల్ని ప్రస్తావించి ప్రదేశ్ కార్యాలయంలో సన్నిహిత సంబంధాల్ని పెంపొందించుకొని మాతృసంస్థ రూపొందించే విధివిధానాల కార్యక్రమాల్ని అమలు జరపాలని డి.సి.సి. అధ్యక్షులు, పరిషత్ కాంగ్రెసు నాయకుల్ని కోరారు.

సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి కొన్ని నిర్ణయాలను సమావేశం గైకొన్నది.

శ్రీ వి. బసవరాజు వందన సమర్పణంగావిస్తూ బీద ప్రజాభ్యుదయానికి రూపొందించే పార్టీ కార్యక్రమాల అమలుకు తమ శక్తినంతా వినియోగించవలసిందిగా సభ్యుల్ని కోరారు.

రాజ్యసభకు శ్రీ నరోత్తమరెడ్డి రాజీనామా

హైదరాబాద్, మార్చి 15

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాకల నరోత్తమరెడ్డి తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామాను సమర్పించారు.

1957 లో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పార్లమెంటు సభ్యులు ప్రదేశ్ లేక జిల్లా కాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శులుగా ఉండరాదని చేసిన నిర్ణయానుసారం ఆయన రాజీనామా చేశారు.

దేశంలో హైస్పీడు డీసెలు ఇంజన్ల ఉత్పత్తి

లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 15

దేశంలో 400 హెచ్.పి. మొదలు 3000 హెచ్, పి. వరకు శక్తి గల హైస్పీడు ఇంజన్లను తయారుచేసే విషయమై జయపూర్ లోని నేషనలు ఇంజనీరింగు ఇండస్ట్రీస్ పశ్చిమ జర్మనీలోని మేబాక్ కంపెనీతో ఒడంబడిక యింకా ఖరారు చేసుకోలేదనీ, ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయనీ, రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ లోక్‌సభలో నేడు శ్రీ భంజదేవ్ కుతెలియజేశారు డీసెలు ఇంజన్ల ఉత్పత్తికి రూపొందించిన పథకం ప్రకారం, ఒకసంవత్సరం తర్వాత డీసెలు యింజన్లను కొద్దగా ఉత్పత్తి చేయడం ప్రారంభం అవుతుందనీ అయిదేళ్ళ అనంతరం డీసెల్ ఇంజన్ల విషయంలో పూర్తి స్వయంసమృద్ధిని సాధించడం జరుగుతుందనీ శ్రీ షానవాజ్ ఖాన్ ఒక లిఖితప్రత్యుత్తరంలో వివరించారు.

డిప్యూటీ స్పీకర్‌గా శ్రీ మతి సదాలక్ష్మి

రాష్ట్ర శాసనసభచే ఏకగ్రీవ ఎన్నిక: హరిజన యువతికి పలువురి అభినందనలు

హైదరాబాద్, మార్చి 15

31 సంవత్సరాల వయస్సుగల హరిజనస్త్రీ శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి (కాంగ్రెసు) ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీస్పీకర్‌గా నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

డిప్యూటీ స్పీకర్‌గా ఉండిన శ్రీ కొండాలక్ష్మణ్ గత జనవరిలోమంత్రి కావడంతో ఈ ఎన్నిక అవసరమైంది.

శ్రీమతి సదాలక్ష్మి

శ్రీమతి సదాలక్ష్మి సికింద్రాబాద్ లోనూ, మద్రాసు క్రిస్టియన్ మెడికల్ కళాశాలలోనూ విద్యాభ్యాసం చేశారు. రాజకీయాలలో ప్రవేశించడానికి విద్యకు స్వస్తి చెప్పారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి నియోజకవర్గంనుండి రాష్ట్రశాసనసభకు ఎన్నుకోబడినారు. అఖిల భారతీయ దళిత జాతి సంఘ (తెలంగాణశాఖ) ప్రధాన కార్యదర్శినిగా పనిచేస్తున్నారు.

డిప్యూటీ స్పీకర్ పదవికి ఆమె పేరును శ్రీ విజయ భాస్కరరెడ్డి (కాం) ప్రతిపాదించగా డా॥ లక్ష్మీ నర్సయ్య బలపరిచారు. మరొకరి పేరు ప్రతిపాదించబడనందున ఆమె ఏకగ్రీవముగా ఎన్నుకోబడినట్లు నేటి సాయంత్రము ఈ ఎన్నిక నిమిత్తం ప్రత్యేకంగాజరిగిన శాసనసభా సమావేశంలో స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆమెనుఅభినందిస్తూ ఒకహరిజనమహిళ ఈస్థానానికి ఎన్నిక కావడము తనకు సంతోషకరంగా ఉందన్నారు. ఆమె చాల క్రమశిక్షణగల కార్యకర్త్రి అనీ, తన కొత్తబాధ్యతల్ని సంతృప్తికరంగా నెరవేర్చగలదని ఆశిస్తున్నానని అన్నారు.

కమ్యూనిస్టు పక్ష ఉప నాయకుడు శ్రీ గుజ్జల యల్లమందా రెడ్డి స్పీకర్ నెలకొల్పిన సాంప్రదాయాల్ని పాటిస్తూ ఆమె నిర్వర్తించగా, నిష్పక్షపాతముగా వ్యవహరించగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

హరిజన స్త్రీ అయిన శ్రీమతి సదాలక్ష్మి డిప్యూటీస్పీకర్‌గా ఎన్నిక కావడం, శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి కావడానికంటె ప్రధానమైన విషయమని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) అన్నారు. శ్రీ సంజీవయ్య ఒక పార్టీచేతనే ఏకగ్రీవంగా ఎన్నుకోబడితే శ్రీమతి సదాలక్ష్మి రాష్ట్ర జనాభాకంతకూ ప్రాతినిధ్యంవహించే మొత్తం శాసనసభచే ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారని అన్నారు.

సంఘ సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం, శ్రీమతులు పి. జయహోన్ బేగం, శాంతాబాయి తాల్పల్లికర్, చోగడం అమ్మన్న రాజా, ఎల్లా ప్రగడ సీతాకుమారి, టి. లక్ష్మీకాంతమ్మ (కాం), అరుట్ల కమలాదేవి (కమ్యూ), శ్రీ మల్లిపూడి రాజేశ్వరరావు, జె.వి. ముత్యాలరావు, నంబూరి శ్రీనివాసరావు, వి. రామారావు, హాళ్ళూరి జియ్యర్ దాస్ (కాంగ్రెస్ హరిజన సభ్యులు), శ్రీ షుకూర్ బేగ్ (కాం) కూడ శ్రీమతి సదాలక్ష్మిని అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీమతి సదాలక్ష్మి తనను డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు సభ్యుల్ని అభినందిస్తూ, తనగురుతర బాధ్యతల్ని గుర్తించానన్నారు శ్రీ కాళేశ్వరరావుగారి మార్గదర్శకత్వంలో సభ్యులందరి సహకారంతో తన బాధ్యతల్ని సంతృప్తికరంగా నిర్వహించగలననే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

తొలికయిన ఋణ సౌకర్యాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలుకొనేకొన్ని వస్తువుల్ని లఘు పరిశ్రమలకు రిజర్వు చేయడం, మరికొన్ని వస్తువుల పైధరల తగ్గింపు వలన లఘుపరిశ్రమలకుగొప్ప భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

లఘుపరిశ్రమల కార్పొరేషన్

లఘుపరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్‌ను నెలకొల్పే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ కొండాలక్ష్మణ్ అన్నారు

విద్యుచ్ఛక్తితో నడిచే యంత్రాల్ని నడిపే విషయమై పట్టణాలు, గ్రామాలలోని కళాకారులకు శిక్షణ యివ్వడానికి తగుచర్యలు గయికొన బడుతాయని ఆయనన్నారు. ఈ సందర్భంలో వడ్రంగి, కమ్మరం. గాజు పాత్రల తయారీ మున్నగువాటిపై రాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడినవి. పరిశోధనా పథకాలుకూడ ప్రారంభించ బడినవి. రాజమండ్రిలో గ్రాఫిక్ క్రూసిబిల్ పరిశ్రమకు పరిశోధనా కేంద్రం నెలకొల్పబడింది పాంపేతిక సమస్యల పరిష్కారానికి విజయవాడలో ఒకటి నెలకొల్పబడుతున్నది.

తోలు పరిశ్రమ

రాష్ట్రంలో ఏటా సు కోట్ల విలువయిన తోలువస్తువులు తయారవుతున్నవన్నారు. ఈ విషయమై శిక్షణ, ఉత్పత్తి కార్యక్రమాన్ని అభివృద్ధి పరచవలసి ఉంది. ఈ పరిశ్రమ సర్వతోముఖాభివృద్ధికై ప్రభుత్వానికి తగు సూచనలు చేసేనిమిత్తం ఒక నిపుణుల కమిటీ నియమించబడింది

చేనేత పరిశ్రమ

రాష్ట్ర కుటీర పరిశ్రమలలో చేనేత గౌరవప్రదమైన స్థానాన్ని ఆక్రమించి ఉన్నదన్నారు. 415 వేల రిజిష్టర్డు మగ్గాలున్నవన్నారు అందులో చాల వరకూ సహకారసంఘాలక్రిందఉన్నవి. ఈరాష్ట్ర చేనేతవస్త్రానికి విదేశాలలో కూడ కీర్తి ఉంది.

రాష్ట్రంలో ఎలక్ట్రికల్ మోటార్ల ఉత్పత్తి

ఆటోమోబైలు విడిభాగాలు, టేప్‌రికార్డర్లు కూడ తయారు చేయడానికి ప్రభుత్వ సంకల్పం

హైదరాబాద్, మార్చి 15

ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరంలోగానే లఘుపరిశ్రమల క్రింద ఎలక్ట్రికల్ మోటార్లు, ఆటోమోబైల్ విడిభాగాలు, ట్రాన్స్‌ఫార్మర్లు టేప్‌రికార్డర్లు తదితర ఉపయోగకరమైన వస్తువులు ఉత్పత్తి చేయబడుతాయని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నేడు రాష్ట్ర శాసనసభకు సమర్పించిన ఒక నోట్‌లో పేర్కొన్నారు.

సభ యీఅంశానికి సంబంధించిన డిమాండ్లపైచర్చజరుపుతున్నది.

ఇంకా పైపులు,సిమెంట్ గ్రిండింగ్ బాల్స్, లీఫ్‌స్ప్రింగ్‌లు, వియ్యం, నూనెమిల్లులవిడిభాగాలు, ప్లాస్టిక్ వస్తువులు, స్టీలుపాత్రలు, స్టోరేజిజ్యాటరీలు అద్దాలు, చేపపరికరాలు మున్నగు వాటినికూడ ఉత్పత్తిచేస్తారు.

లఘు పరిశ్రమల సంస్థలస్థాపన, అభివృద్ధికి వచ్చేసంవత్సరం రు. 140 లక్షల్ని ఖర్చుచేయాలని ప్రభుత్వం సంకల్పించినది. ఇవి ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక ఎస్టేట్‌లలోనే నెలకొల్పబడుతాయి.

భవిష్యత్తు కార్యక్రమంప్రకారం తృతీయ పంచవర్షప్రణాళికాకాలంలో ప్రస్తుత ఎస్టేట్‌లను విస్తరింపచేయడంతో పాటు జిల్లాకు ఒకటిచొప్పున ఐనా పారిశ్రామికఎస్టేట్‌లను నెలకొల్పాలని సంకల్పించబడినట్లు మంత్రి తెలియజేశారు. ఈకాలంలో రు. 300లక్షలు ఖర్చుచేయబడును.

రాష్ట్రంలో వచ్చే కొద్ది సంవత్సరాలలో ఎరువుల ఫ్యాక్టరీ, ఇతరభారీ మీడియం ఫ్యాక్టరీలస్థాపనతో సహాయ పరిశ్రమలుగా లఘు పరిశ్రమల విస్తరణకు కొత్త అవకాశాలు ఏర్పడగలవనే ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

తొలికయిన ఋణ సౌకర్యాలు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలుకొనేకొన్ని వస్తువుల్ని లఘు పరిశ్రమలకు రిజర్వు చేయడం, మరికొన్ని వస్తువుల పైధరల తగ్గింపు వలన లఘుపరిశ్రమలకుగొప్ప భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

సహకార ప్రాతిపదికపై ఉన్ని పరిశ్రమను అభివృద్ధి చేయడానికి సంకల్పించబడుతున్నది. రాష్ట్రంలో- దేశములో మరేరాష్ట్రంలో లేనన్ని- 16 వేలమగ్గాలున్నవి.

పారిశ్రామిక సహకార సంఘాల పురోభివృద్ధిపట్ల ప్రభుత్వం చాలశ్రద్ధ కలిగిఉంది. వారికిగ్రాంట్లు; ఋణాలు యివ్వబడుతున్నవి. భారీ గ్రామ పరిశ్రమల బోర్డు పనిని కూడ ఆయన ప్రస్తావించారు.

మహారాష్ట్రంఅని కొత్త రాష్ట్రానికి నామకరణం

బిల్లుకు సవరణ తెస్తానని ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్

బొంబాయి, మార్చి 15

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు శాసనమండలిలో బొంబాయి పునర్నిర్మాణ బిల్లుపై ప్రతిపాదిస్తూ కొత్త బొంబాయి రాష్ట్రానికి మహారాష్ట్రఅనే పేరుంటుందని ప్రకటించారు

ఆ విధంగా బిల్లుకు ఒక సవరణను తెస్తామన్నారు.

రాష్ట్ర అసెంబ్లీలో సభ్యులతీవ్ర విమర్శ

తృతీయ ప్రణాళికలో అయినా అన్నిరాష్ట్రాల మధ్య సమత్వాన్ని సాధించాలని అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 15

నేడు రాష్ట్ర శాసనసభలో పరిశ్రమలు, పరిశ్రమ అభివృద్ధికి పెట్టుబడి, ఆబ్కారీశాఖల డిమాండ్లపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశ్రమల్ని నెలకొల్పాలని కేంద్రమును ఒత్తిడి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రస్తుతం పారిశ్రామికాభివృద్ధి విషయమై దేశమంతా ఒకపద్ధతి ప్రకారం పని జరగడంలేదనీ, అందువలన తృతీయ పంచవర్ష ప్రణాళిక క్రింద పారిశ్రామిక ప్రాజక్టుల్ని సమంగా పంపిణీ చేసి పరిస్థితిని బాగుచేయడానికి తగు చర్యల్ని గైకొనాలనీ వారుకోరారు

పరిశ్రమేటు పరిశ్రమల్ని ప్రోత్సహించాలని ఒక స్వతంత్రపార్టీసభ్యుడు కోరారు. మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో భారీపరిశ్రమల్ని నెలకొల్పనికేంద్ర విధానాన్ని అందరూ విమర్శించారు.

ఒక కాంగ్రెసు సభ్యుడు తెలంగాణాలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టనందుకు విచారాన్ని వెలిబుచ్చగా, ఆంధ్రలో మద్యనిషేధం విఫలమయిందని యిద్దరు సభ్యులన్నారు. చాల కచ్చితంగా అమలు జరపాలన్నారు.

శ్రీ పుట్టపర్తి సత్యనారాయణ (కమ్యూ) చర్చను ప్రారంభిస్తూ రాష్ట్రంలో భారీ ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పాలన్నారు.

మాజీమంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డి (కాం) పరిశ్రమల్ని అభివృద్ధిపరచనిదే రాష్ట్రం ఆర్థికంగా పురోగమించ లేదన్నారు. ఈవిషయమై ఆంధ్రప్రదేశ్ యితరరాష్ట్రాలకంటె వెనుకబడిఉండటం శోచనీయమన్నారు. పారిశ్రామికాభివృద్ధి విషయమై ఆంధ్రప్రదేశ్ బాగా నిర్లక్ష్యం చేయబడుతున్నదన్నారు. రాష్ట్రతృతీయప్రణాళికలో పరిశ్రమలకు కేటాయించిన మొత్తం చాల తక్కువగా ఉందన్నారు నిజాం చక్కెర ఫ్యాక్టరీ పనిచేసే తీరును విమర్శించి విచారణకు ఒకకమిటీ వేయాలన్నారు.

శ్రీ దావర్ హుసేన్ (కాం)లఘు, కుటీర పరిశ్రమల్ని పెంపొందించి నిరుద్యోగాన్ని నివారించాలన్నారు.

శ్రీ వాసుదేవనాయక్ (కాం) ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.

శ్రీ నాగినేనివెంకయ్య (స్వతంత్ర) రోడ్డురవాణాను జాతీయం చేసేకంటే ప్రభుత్వం ఆ డబ్బు, శక్తిని మరిన్ని పరిశ్రమల్ని నెలకొల్పడానికి వినియోగించ వలసిందన్నారు.

శ్రీ గోకా రామలింగం (కాం) తెలంగాణలోని ఆబ్కారీ ఆదాయాన్ని యీ ప్రాంత హరిజనులు, వెనుకబడిన వారిఅభివృద్ధికి వినియోగించాలన్నారు

శ్రీ బి. జి. ఎం. ఏ. నరసింగరావు (కాం) ముడిసరుకులు సక్రమంగా లభించనిచోట్ల పారిశ్రామిక ఎస్టేట్‌లను నెలకొల్పడం వలన డబ్బువృథా అవుతున్నదన్నారు.

శ్రీఅమృతలాల్ శుక్లా (కమ్యూ) ఆంధ్రలో మద్యనిషేధం విఫలమయిందన్నారు.

శ్రీ కె. వి. వేమారెడ్డి (కాం) అధికోత్పత్తి సాధించబడేందుకు కార్మికులకు అధిక వేతనాలివ్వాలన్నారు.

శ్రీ బొమ్మగాని ధర్మభిక్షం (కమ్యూ) మద్యనిషేధాన్ని రద్దు చేయాలన్నారు.

శ్రీ మండపాయిలు (కాం) తోలు పరిశ్రమను పెంపొందించాలన్నారు.

శ్రీ బసప్ప(కాం) లఘుపరిశ్రమల్ని పెంపొందించాలన్నారు. శ్రీ కె. సుదర్శనరావు (కాం) పారిశ్రామిక వ్యవసాయాభివృద్ధి మధ్యసమత్వాన్ని సాధించాలన్నారు.

చర్చ రేపు కూడ కొనసాగుతుంది.

గ్రామాధికార్లకు జీతాలహెచ్చింపు

శాసనసభలో ఉపముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 15

అనంతరామన్ అధ్యక్షతన నియమించబడిన గ్రామాధికార్ల విచారణ సంఘసిఫార్సుల ప్రకారం ప్రభుత్వం గ్రామాధికార్ల వేతనాలను హెచ్చించినదని ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి శ్రీ పెడినరసింహ అప్పారావు తెచ్చిన ప్రతిపాదనకు సమాధానముగా నేడు శాసనసభలో చెప్పారు.

గ్రామాధికార్ల పిల్లలకు ఎస్.ఎస్.ఎల్.సి. వరకూ ఉచితవిద్య, గ్రామాధికార్లకు రు. 6 కరువుభత్యం హెచ్చింపు స్టేషనరీ సరఫరా విషయమై అనంతరామన్ కమిటీ సిఫారుల్ని అమలు జరపడంలో ప్రభుత్వం విఫలం కావడంపై చర్చజరగాలని శ్రీ అప్పారావు ప్రతిపాదించారు.

ప్రభుత్వం రెవెన్యూబోర్డు సిఫార్సుల్ని ఆమోదించినదనీ, ఎస్.జి.ఎల పిల్లలకున్న సౌకర్యాలు, గ్రామాధికారుల పిల్లలకున్నవనీ, వైద్య సౌకర్యాలు కల్పించబడినవనీ అన్నారు. జమాబందీపనిలో వారికి కావలసినస్టేషనరీ సామగ్రి సరఫరా చేయబడుతుందన్నారు.

వంశధార ప్రాజక్టు నిర్మాణంపై నిర్ణయం

త్వరగా జరగడానికి కేంద్ర ప్రభుత్వ కృషి: జలవిద్యుచ్ఛక్తి కమీషన్ సూచించిన స్థలానికి ఒరిస్సా ఆమోదించాలని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15

కేంద్ర ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జైశుక్‌లాల్ హాథి నేడు లోకసభలో శ్రీ సామంత పశ్నకుజవాబిస్తూ వంశధారప్రాజక్టు అమలు విషయమై తొందరగా నిర్ణయం జరగాలని కేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు.

కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమీషన్ ప్రతిపాదనలను ఒరిస్సా, ఆంధ్రప్రభుత్వాలు ఆమోదించనందున ముందు నిర్ణయించిన స్థలంకంటె తక్కువభాగం మునుగుతుందన్నారు. అందువలనకమీషన్ సూచించిన స్థలానికి అంగీకరించుమని కేంద్రం ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు.

ఆప్రయోజనార్థమే కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలంకొరకు సర్వాప్తు జరిపించినదన్నారు.

నానావతి కేసుపై ఫుల్ బెంచి విచారణ

బొంబాయి, మార్చి 15

అహుజా హత్య కేసులో ముద్దాయి అయిన కమాండర్ నానావతి పై జారీచేయబడిన అరెస్టు వారెంటు తిరిగి రావడం, రిట్ పిటిషన్ రేపు బుధవారం బొంబాయి హైకోర్టు ఫుల్ బెంచిముందుకు విచారణకు వస్తాయి.

ఆదేశంలో ప్రధాన న్యాయమూర్తితో సహా ఇద్దరు గురు జడ్జీలుంటారు.

సుప్రీంకోర్టుకు వెళ్ళడానికి అనుమతించాలని నానావతి పెట్టుకొన్న అపీలును తోసివేసిన తరువాత జస్టిస్ మెలన్, జస్టిస్ నాయక్ ఫుల్ బెంచి యీ అంశాన్ని పరిష్కరించాలని నిర్ణయించి ప్రధాన న్యాయమూర్తికి నివేదించారు.

అసెంబ్లీలో ప్రస్తావన

నానావతి కేసు విషయమై బొంబాయి ప్రభుత్వ జోక్యంపై నేడు బొంబాయి శాసనసభలో ప్రతిపక్షం వారుతెచ్చిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చ్యవన్ ప్రసంగిస్తూ హైకోర్టు యీ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు యిచ్చినదన్నారు. ఈ విషయం యింకా హైకోర్టులో ఉన్నందున అంతకుమించి ఏమీ చెప్పనన్నారు. హైకోర్టుతీర్పు అనంతరం సభలో ఒక ప్రకటన చేస్తానన్నారు.

శ్రీ సూరిదొర, (ఎం. పి.)

హైదరాబాద్, మార్చి 15

సోషలిస్టుపార్టి టికెట్ పై లోకసభకు ఎన్నికయిన శ్రీ దిప్పల సూరిదొర కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో చేరారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో వరద నిరోధం

రాష్ట్రప్రభుత్వం పరిమితికి మించిన పథకాల్ని ప్రతిపాదించినదని కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 15

ప్రతిరాష్ట్రంలో వరద నిరోధక పథకాల విషయమై మూడో పంచవర్ష ప్రణాళికకు తరలించే మొత్తాలు ఆరాష్ట్రానికి ద్వితీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తంలో 20 శాతం ఉండాలని భారతప్రభుత్వం యిటీవల నిర్ణయించినట్లు లోకసభలో నేడు ఇరిగేషన్ శాఖఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథి శ్రీ రామిరెడ్డి, శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యల ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి గత ఏప్రిల్ 15 మొదలు నేటి వరకు 207 లక్షల 96 వేల విలువయిన 18 వరదనిరోధక పథకాల్ని సమర్పించినదని మంత్రి అన్నారు గత ఏప్రిల్ 15కు ముందు రు 132 లక్షల 59 వేల విలువయిన పథకాలను రాష్ట్రప్రభుత్వం పంపింది అవి ఆమోదించ బడలేదు.

ఈ మొత్తం పథకాలవిలువ రు.990 లక్షల 49వేలు అయితే ద్వితీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు రు. 171లక్షలు ఖర్చుయే పథకాలే మంజూరు చేయబడినవి. అందు రు. 131 లక్షల 60 వేల విలువయిన పథకాలకు యిప్పటికే ఆమోదించడం జరిగిందని శ్రీ హాథి అన్నారు.

మిగిలిన రు. 40 లక్షల 40 వేల విలువైన కొత్తపథకాల్ని ఆమోదించవలసిఉంది కేంద్రం గైకొన్న యిటీవలి నిర్ణయం ప్రకారం మిగిలిన రు 45.4లక్షలు, ద్వితీయప్రణాళికలో కేటాయించిన 177 లక్షలలో 20శాతం కలుపుకొని మొత్తం 80 లక్షల 80వేల రూపాయల విలువైన వరదనివారక పథకాల్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వితీయప్రణాళికా కాలంలో అమలు జరుపుకోవచ్చు. కాని ఆప్రభుత్వం రు. 990 లక్షల విలువైన పథకాల్ని సూచించినది. అందువలన వాటిని రు. 80 లక్షల 80 వేలకు సరిపడేట్లు చేసి ఆవిధంగా కొత్తపథకాల్ని ప్రతిపాదించవలసిందిగా కేంద్రం రాష్ట్రప్రభుత్వాన్ని కోరిందనీ, ఆప్రతిపాదనల కొరకు ఎదురుచూస్తున్నామనీ శ్రీహాథీ అన్నారు.

సరిహద్దుల మార్పు ఫలితంగా తరలి వెళ్లే ఉద్యోగులు

హైదరాబాద్, మార్చి 15

1959 ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు (సరిహద్దుల మార్పు) చట్ట ప్రకారం 1-4-1960 తేదీన చిత్తూరు జిల్లాలోని కొన్ని సరిహద్దులు మద్రాసుకు అప్పగించబడుతాయి కాబట్టి ఆంధ్ర ప్రదేశ్ నార్త్ కోస్ట్, సరిహద్దు భాగంలోని 72 (సి) ఆర్టికిల్ సవరించిన విధంగా యీ ప్రాంతాలతో పాటుగా మద్రాసుకు వెళ్ళే ప్రభుత్వోద్యోగులందరి జీతభత్యాలూ (సెలవు వేతనంతో సహా) ఏప్రిల్ 1-4-1960 తేదీనాడు మద్రాసు అధికారులకు చార్జి హస్తగతం చేసేందుకు యీ ప్రాంతాలలో వున్న ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలు కూడ 31-3-1960 తేదీ నాటికి అందచేయబడాలి

పూర్ణచంద్రోదయమాత్రలు

శుక్లనష్టమును పోగొట్టి నరములకు బలమునిచ్చును

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

చింతలూరు, అల్లమూరుపోస్టు, పశ్చిమగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందు ముఖ్యపట్టణములలోనుజాంబీలు 40పైసలకొలదీ లభ్యము

హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్, సికిందరాబాద్ బ్రాంచ్: 7-2-18, హిస్సామ్ గంజ్ రోడ్, పాత పోలీస్ స్టేషన్ ఎదుట.

గుంటూరు జిల్లాలో రెగ్యులేటెడు మార్కెట్ల ద్వారా మిర్చి పంట అమ్మకం

మార్కెట్ యార్డుల అమ్మకాల పట్ల రైతుల శ్రద్ధాసక్తులు

గుంటూరు, మార్చి 15

గుంటూరుజిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీ ఆరె వీరారెడ్డి గారు యీరోజున ప్రకటన చేస్తున్నారు:

15-2-60 తేదీనుండి ప్రభుత్వ ఉత్తరవుల ననుసరించి గుంటూరు జిల్లాలో మిర్చి క్రయవిక్రయాలు రెగ్యులేటెడ్ మార్కెట్ల ద్వారా జరుగుచున్నది. ప్రారంభంలో అనేక కారణాలను పురస్కరించుకొని క్రయవిక్రయాలు కొద్ది పరిమాణంలో నున్నా, ఒక వారం రోజులనుండి అమ్మకాలు విరివిగా జరుగుచున్నవి. యార్డులు ప్రారంభించిన యీకొద్ది కాలంలోనే 2 లక్షల రూపాయల కిమ్మతుచేసే సరుకు అమ్మకం జరిగింది. ప్రస్తుతవారి వేలంలో ప్రస్తుతం 8 లేక 10 మంది వ్యాపారులు పాల్గొంటున్నారు. వచ్చేవారం నుండి యింకా 10 మంది యెగుమతి వ్యాపారులు పాల్గొంటంతో అమ్మకాలు భారీ యెత్తున జరగగలవని ఆశించబడుచున్నవి.

ప్రతిరోజూ యార్డులలో అమ్మకాలు పరిశీలించే నిమిత్తము వందలాది రైతులు జిల్లా అన్ని ప్రాంతాల నుండి వస్తున్నారు. ఇక్కడజరుగుచున్నఅమ్మకాల సరళిని, సదుపాయములను పరిశీలించిన మీదట వారు యార్డు అమ్మకాలపట్ల సంతృప్తిని, ఉత్సాహాన్నిప్రకటించడం జర్గుచున్నది. మిర్చి వ్యాపారంలోని అక్రమ తీసివేతలు, అంతుమాలిన చార్జీలు, ఇతరఅన్యాయాలు రైతులందరికి తెలిసినవిషయాలే. పుట్టిఒకటికి దాదాపు 25 రూ.నుండి 30 రూ.వరకు పిటికింద రైతులు క్రియధనం నుండి ముదరా యిచ్చుకోవలసి వస్తున్నది మార్కెట్ యార్డులలో యీ అక్రమ తీసివేతలు, అనవసరపుకమీషన్ చార్జీలు తొలగించ బడినవి. వేలంలో పోటీ మాత్రాన్ననుసరించి వచ్చేధర ముదరాగాక, యీ అక్రమాలను అరికట్టినందువలన లభ్యమౌతున్న తక్షణలాభాన్ని గూర్చి నిజంగా ఏ రైతు సంతృప్తి వెల్లడించడు! పైగా యార్డులో అమ్మకం జరిగిన సరుకుకిమ్మతు ఆదేరోజు రైతులకు చెల్లించే ఏర్పాట్లు చేయబడినవి. ఈ సీజను ప్రారంభం అంటే రెండు నెలల క్రితం అమ్మకాల తాలూకు పైకం ఇంతవరకు వ్యాపారులుచెల్లించలేదని చాల మంది రైతులు తెలియజేశారు. మార్కెట్ యార్డులపట్ల రైతులు అమిత ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు.

మిర్చి వ్యాపారంలోని మధ్య దళారులు, వారికి వస్తున్న అక్రమలాభాలు అరికట్టబడటంతో, యీవేలం విధానం రైతులకు లాభం లేదని, వ్యాపారము స్తంభించి పోయిందని రైతులపేర నివేదికలు ప్రకటనలు చేస్తున్నారు. ఈ ప్రచారం ఎవరు సాగిస్తున్నదీ ఈ జిల్లా రైతాంగానికి బాగా తెలుసు. ఈప్రచారం వలన ఇతర ప్రాంతాల ప్రజలను, ప్రభుత్వాన్ని మభ్య పెట్ట దలచినట్లు కనబడుచున్నది. యార్డులలో అమ్మకాలు రోజురోజుకు వృద్ధి యగుచున్న కొద్ది యీఅసత్యపు ప్రచారం జోరుగా సాగిస్తున్నట్లున్నది. ఈప్రచారములోని బూటకం ఒక పర్యాయం మార్కెట్ యార్డులను చూచినవారికి తెలిసిపోతున్నది.

కమీషన్ కొట్లవారు రైతులకు కలుగజేస్తున్న పరపతి సౌకర్యాను గూర్చి గోరంతలు కొండంతలుగా చెప్పుకోవటం జరుగుచున్నది. వీరు కలిగించే పరపతి 1 శాతి గూడ లేదు. అది పెద్ద రైతులకే చెందుతున్నది. వీరిచ్చే అప్పులమీద వసూలుచేసే అంతుమాలిన వడ్డీలు, కమీషన్ చార్జీలు రైతులందరికి బాగా తెలిసియే యున్నది. మార్కెట్ యార్డులలో ఉచితగోదాను సౌకర్యం, ఒక వారం రోజుల వరకు కలిగించబడింది. మంచిధర వచ్చే వరకు దీర్ఘ కాలం నిల్వయుంచుకోగోరే రైతులకు మార్కెట్ యార్డులలో నెలకొల్పబడిన సెంట్రల్ వేర్ హౌసింగు కార్పొరేషనువారి గిడ్డంగులలో సరసమయిన చార్జీలకు ఆధునికమైన పద్ధతులలో సరుకు చెడిపోకుండా నిల్వచేసుకొను సదుపాయములుగలవు. అట్టి సరుకు హామీపై 100 కి సంవత్సరానికి 5 1/2 రూ. సరసమైన వడ్డీతో అప్పులు ఇవ్వబడును.

మన రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు వచ్చే సంవత్సరం జూన్ మాసాంతానికిరాష్ట్రవ్యాప్తంగా రెగ్యులేటెడ్ మార్కెట్లస్థాపన పూర్తికాగలదని ప్రకటించడం శుభోదయం. అది రైతు సమస్యలు, వారిపురోభివృద్ధిపట్ల శ్రద్ధాసక్తులు గలవారికి సంతోషాన్ని. మార్కెట్ యార్డుల జయప్రదనిర్వహణకు యితోధిక సహాయాన్ని చేకూర్చగలదనుటలో సందేహం లేదు.

కాబట్టి మధ్యదళారులు, సాగిస్తున్న అబద్ధపు ప్రచారానికి లోనుగాక, రయితులు, వ్యాపారులు మార్కెట్ కమిటీతో సహకరించి, యార్డుల జయప్రద నిర్వహణకు తోడ్పడి సత్ఫలితాలను పొందవలసినదిగా విజ్ఞప్తిచేయడమైనది.

వికారి సం॥ ఫాల్గుణ బహుళ తదియ ఉ 9-51 వరకు ఉ 7-4 స్థాయి సా 5-50 వ వ 12-23 మొ॥ 1-54 వరకు
(శాలివాహన శకము: 26-12-1881)
1960 మార్చి 16 బుధవారము

"ధర్మ మధర్మముభంగిన ధర్మము ధర్మంబు మాడ్కి దరయాతోచుచున్ నిర్మలమతి నరయవలయు ధార్మికతన కోమువాడు సరి కేర్పడనీ".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 మార్చి 16

బుధవారము

మన దేశములో సహకారోద్యమము

(౩)

ఆంధ్రప్రదేశ్ సహకార మహాసభ యీవారము యేలూరులో జరిగినది. ఈ మహాసభకు కేంద్రప్రభుత్వ సహకార మంత్రిగారు ప్రారంభోత్సవము గావించినారు. రాష్ట్ర సహకార మంత్రిగారు మరియు సహకారోద్యమములో పనిజేయుచున్న ముఖ్య కార్యకర్తలు యిందులో పాల్గొనినారు. వీరి ప్రసంగాలను పరిశీలించినప్పుడు యీనాడు మన దేశములో సహకారోద్యమము యెదుర్కొనుచున్న సమస్యలు మనకు వెల్లడి యగుచున్నవి.

మన దేశములో సహకారోద్యమానికి సుమారు యేబది సంవత్సరాలకు మించిన వయసు కలదు. ఈ అర్ధశతాబ్దములో జరిగిన ప్రగతిని పరిశీలించినప్పుడు యిందులో మనము ప్రశంసనీయమైన విజయము సాధించలేదని ఒప్పుకొనక తప్పదు. కొందరు ప్రముఖులు నిర్వహించిన కొన్ని సంస్థలు మాత్రమే యీనాడు మనకు సహకార రంగములో కనుపించుచున్నవి. ప్రజాసామాన్యములోనికి యింకను యీఉద్యమము చొచ్చుకొనిపోయినట్లు కానరాదు. గ్రామీణ ప్రజలకు యీ ఉద్యమము వలన తగు సహాయము లభించుచున్నట్లు కనుపించదు. మన దేశములో సహకార సంఘాలు హెచ్చుగా ఋణ సంఘాల రూపములోనే యున్నవి. ఉత్పత్తి సహకార సంఘాలు, వినిమయ సహకార సంఘాలు, నివాసహకార సంఘాలు మన దేశములో తక్కువగా కనుపించుచున్నవి. వీని సంఖ్య అభివృద్ధియై, వీని వలన ప్రజలకు లాభము కలుగవలసిన ఆవశ్యకత యీనాడు యెంతయో కలదు. ఈ విషయమై యీ మహాసభలో ప్రసంగించిన వారందరును ఒప్పుకొనియున్నారు.

కేంద్ర సహకార మంత్రి పంచాయతీ సంఘాలకు మరియు సహకార సంఘాలకు మధ్య సమన్వయము ఉండవలసిన అవసరమునుఉద్ఘాటించినారు. గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను గమనించి వానిని తీర్చుటకై పంచాయతీ సంఘాలతో కలిసి సహకార సంఘాలు పనిజేయవలసియుండును. కుటీర పరిశ్రమల సహకార సంఘాలు, సేవా సహకార సంఘాలు యీ విషయములో ప్రముఖపాత్రను నిర్వహించవలసి యుండును. పంచాయతీల ద్వారా జరిగిన అధికార వికేంద్రీకరణకు సహకారోద్యమము పెట్టని కోటగా నుండవలెనని కేంద్ర మంత్రిగారు గావించిన ఉద్ఘాటన గమనించదగియున్నది. రాష్ట్ర సహకార మంత్రిగారు ప్రసంగించుచు రాష్ట్ర అవసరాలకు అనుగుణముగా సహకార శాసనాలను సవరించవలసియుండునని తెలిపినారు. ప్రస్తుతము అమలులోనున్న సహకార శాసనములకు బదులుగా రాష్ట్రస్థాయిని మరొకసహకార శాసనము ప్రవేశపెట్టవలెనని కూడ యీ సందర్భమున ఆంధ్రప్రదేశ్ సహకార మంత్రిగారు వెల్లడి చేసినారు. వారు తెలిపినట్లుగా ప్రస్తుతము మన రాష్ట్రములో భిన్నమైన శాసనాలు పరస్పర సమన్వయాలులేక, అమలులో నుండి కొన్ని క్లిష్ట సమస్యలకు కారణభూతమగుచున్నవి. అందుచేత ప్రస్తుత అవసరాలకు అనుగుణమైన సహకార శాసనము చేయబడుట మిక్కిలి అవసరము.

మేము బహుపర్యాయములు సూచించినట్లుగా సహకారోద్యమ విజయానికి నీతి, నిజాయతీలు గలిగిన కార్యకర్తలు మిక్కిలి అవసరమైయున్నారు. సహకార సంస్థలలో సక్రమముగా లెక్కలు వ్రాయబడి, సద్వినియోగమగునట్లుగా డబ్బు ఖర్చు చేయవలసియుండును. ఈ విషయమై అపకీర్తిపాలైన సంఘాల నిదర్శనాలు మన యెదుట చాల వున్నవి. లెక్కలు ప్రతి సంవత్సరము ఆడిట్ చేయించి, సర్వవిధాల ప్రజాశ్రేయస్సునేదృష్టిలోనుంచుకొని సహకార సంఘాలు పని చేయవలసియుండును. సహకారోద్యమములో ప్రవేశించిన కొందరు కొద్దికాలములోపలనే అకస్మాత్తుగా, ఆశ్చర్యకరముగా యితర ఆదాయ మార్గాలు యేమియును లేకపోయినప్పటికిని ధనవంతులగుచున్న నిదర్శనాలు గోచరించుచున్నవని చెప్పబడుచున్నది అందుచేత డబ్బు సద్వినియోగమగునట్లుగా గట్టి కట్టుదిట్టాలు గావించవలసిన అవశ్యకత యెంతయో కలదు. దేశ ఆర్థికాభివృద్ధికి సహకారోద్యమము ముఖ్య సాధనము కావలెనని మన ప్లానింగ్ కమిషన్ తీర్మానించినది. ఇందుకు అనుగుణముగా సహకార సంఘాలను వ్యవస్థీకరించవలసియుండును.

...—

మంత్రులకు, అధికార్లకు టీకాలు

మశూచినిరోధసప్తాహప్రారంభం

హైదరాబాదు, మార్చి 15

రాష్ట్ర శాసనసభావరణలో ఈవేళ మంత్రులు కొందరికి, ఎం. ఎల్. ఏలకు అధికారులకు టీకాలు ఇవ్వబడ్డాయి ఆరోగ్య సర్వీసు డైరెక్టరు డా॥ సి. ఆర్. నాయుడునాయకత్వాన డాక్టర్ల బృందం అసెంబ్లీకివచ్చి ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు టీకాలు ఇచ్చింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ఇతర మంత్రులు, ఎం. ఎల్. ఏలు, శాసన సభా కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి, వృత్తి కావిలేఖరులు, ఉద్యోగులు కూడా టీకాలు చేయించుకున్నారు.

మశూచి నిరోధ సప్తాహం సందర్భముగా యీ టీకాలు ఉద్యమానికి యీవేళ అసెంబ్లీ ప్రాంగణంలో ప్రారంభోత్సవం జరిగినట్లయింది.

——

హైదరాబాద్ నగరం సౌత్ సర్కిల్ "ఎ" డిప్యూటి ఇనస్పెక్టర్ల పాఠశాల వార్షిక దినోత్సవం నేడు సిటీ కాలేజి హాలులో సాయంత్రం 4-30 నిముషాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన జరుగుతుంది.

శుష్కవాగ్దానాలకన్న పనులుచేసి చూపాలి

రాష్ట్రానికి ప్రతి పంచాయతీ అధ్యక్షుడు మంత్రి పంటి బాధ్యతలు కలవాడేనని శ్రీ రంగారెడ్డి

ఆళ్ళగడ్డ, మార్చి 15

"ప్రభుత్వ ప్రణాళిక పథకాల విజయానికి ప్రజలు సహకరిస్తేనే గ్రామాలఅభివృద్ధి జరుగుతుందని' గత వారంలో ఆళ్ళగడ్డ పంచాయతీ బోర్డు కావించిన పౌర సన్మానానికి జవాబిస్తూ ప్రణాళికా స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తెల్పారు.

ఈ సమావేశానికి శ్రీ సి పి తిమ్మారెడ్డి (ఎం.ఎల్.ఎ) అధ్యక్షత వహించారు. మంత్రి పంచాయతీ బోర్డు కార్యాలయ ఆవరణలో రు. 10 వేలతో నిర్మించబడిన సభ్యుల సమావేశ భవనానికి ప్రారంభోత్సవము చేశారు.

స్వాగత పత్రాన్ని అధ్యక్షులు శ్రీ యస్. వి. సుబ్బారెడ్డి సమర్పించారు. మంత్రి శ్రీ రంగారెడ్డి సమాధానమిస్తూ స్థానిక పంచాయతీబోర్డు అభివృద్ధిని కొనియాడారు. గ్రామాలాభివృద్ధికే పరిపాలనను వికేంద్రీకరించడము జరిగినది అందుకు ప్రతి పంచాయతీవారు తమతమ గ్రామాలను కొంత ప్రభుత్వ సహకార సలహాలతోను, స్వశక్తితోను, దేశాభిమానంతో అభివృద్ధి పరచాలి" అన్నారు.

ప్రారంభంలో స్థానిక వ్యాపార సంఘ కార్యదర్శి శ్రీ టి. బాలయ్య, హిందీ ప్రేమిమండలి కార్యదర్శి శ్రీ కె. చిన్న వెంకట సుబ్బయ్య, పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి శ్రీ కె.సి. నాగన్నగార్ల స్వాగతపత్రాలను సమర్పించారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి స్థానిక అరుంధతీ శరణాలయాన్నికూడా తిలకించారు! శరణాలయ విద్యార్థినులు, సమితి సభ్యురాలు కుమారి మేరి సరోజిని, అధ్యక్షురాలు యం. సుశీలమ్మ స్వాగతమిచ్చి శరణాలయాభివృద్ధిని గురించి స్వాగత పత్రాన్ని సమర్పించారు.

వచ్చే సంవత్సరంలో మరంవారి చెరువు మరమ్మతు

అహోబిలము దగ్గరనున్న మరంవారి చెరువు మరమ్మతు తప్పకుండా వచ్చే సంవత్సరంనుండి ప్రారంభిస్తామని ఆళ్ళగడ్డకు 15 మైళ్ళ దూరంలోనున్న అహోబిల క్షేత్రంలో రుద్రవరం పంచాయతీ సమితి ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన "వికాసమేళా" ప్రారంభించిన సందర్భంలో ప్రణాళికా శాఖామంత్రి శ్రీ రంగారెడ్డితెల్పారు.

మంత్రి వెంట జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె విజయ భాస్కరరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య, వై. మహానందిరెడ్డి, సి. పి. తిమ్మారెడ్డి వున్నారు. మంత్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామిని దర్శించిన తదుపరి వికాసమేళను ప్రారంభించారు. ఈ సందర్భములో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరం సమితి అధ్యక్షులు శ్రీ జి తిమ్మారెడ్డి స్వాగత పత్రాన్ని సమర్పించారు.

అహోబిల క్షేత్రమును కూడా శ్రీశైల క్షేత్రములతో గుర్తించి క్షేత్రాభివృద్ధికి యాత్రికులకు వసతి, ప్రయాణ సౌకర్యాలు చేయాలి. మరియు తిరుపతి దేవస్థానమునుండి కొంత ధనాన్ని కేటాయించే ఏర్పాటు చేయాలి. చాగల మర్రినుండి మహాదేవపురం, శిరువెళ్ళనుంచి రుద్రవరం వరకు రోడ్లను నిర్మించాలనియూ, మరంవారి చెరువును మరమ్మతుచేస్తే అధిక ఆహారోత్పత్తి కలుగుతుందనియూ; ఇనుము సీసము, ముగ్గురాళ్ళు లభిస్తుందని, పరిశ్రమలను పెట్టాలని కూడా తెలియ పరిచారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి స్వాగత పత్రానికి సమాధానమిస్తూ యిలా అన్నారు:

పరిపాలనను వికేంద్రీకరించడము, పంచాయతీలకే పరిపాలనను అప్పగించడము జరిగింది. ఈనాడు మన రాష్ట్రానికి 14 మంది మంత్రులుకాదు, 14 వేల పంచాయతీ అధ్యక్షులం తా మంత్రులు. అనగా ఏ గ్రామ పంచాయతీ అధ్యక్షులు ఆ గ్రామానికి మంత్రి అని భావించాలి. పరిపాలనను వికేంద్రీకరించడమంటే బాధ్యతలను పరిమితము చేసుకోవడము. గ్రామ పంచాయతీ అధ్యక్షుని మొదలుకొని మంత్రులవరకు సమగ్రంగా బాధ్యతలను కేటాయించారు. ముఖ్యముగా గ్రామాలు అభివృద్ధి జెందినప్పుడే దేశము బాగుపడుతుంది. కాని ప్రజలు దేశభక్తితో, ఐక్యతతో కలసి మెలసి పనిచేయాలి కేవలము బహిరంగసభలలో, సన్మాన సభలలో నాన్నాలు చేసి తరువాత పనులు చేయకపోవడముకంటె, నిష్పాక్షిక దృక్పథంతో వెనుకబడిన ప్రదేశాలను గమనించి అభివృద్ధిచేసుకొనేందుకుకృషిసల్పాలి. అందుకే మనరాష్ట్రము తృతీయపంచవర్ష ప్రణాళికకు రు. 250 కోట్ల నుండి రు 500కోట్లవరకు పెంచాలని నిర్ధేశ్యమున్నది.

మరంవారి చెరువు మరమ్మతుచేస్తే దాదాపు 8 వేల ఎకరాలు భూమిసాగుపడడముకంటే రు 18లక్షలు ఖర్చులో జర్మనీ కాథలిక్ మిషన్ వారు రు 10 లక్షలు విరాళము యిచ్చేటప్పుడు మన ప్రభుత్వము తప్పక వచ్చేసంవత్సరమే పనిని ప్రారంభించేందుకు ప్రయత్నిస్తుంది. మీ శాసనసభ్యులు శ్రీ సి. పి. తిమ్మారెడ్డి మాట్లాడినట్లు మన ముఖ్యమంత్రి రహదారులు, చెరువు మరమ్మతు చేస్తామని వాగ్దానము చేసివుండే ఆవాగ్దానమే మా అందరి వాగ్దానంగా గుర్తించాలి.

ప్రారంభములో శ్రీయుతులు కె. విజయ భాస్కరరెడ్డి, సి. పి. తిమ్మారెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి, నివర్తి వెంకట సుబ్బయ్య జిల్లాలోని అభివృద్ధి పథకాలను, అవసరాలను గురించి ప్రస్తావించారు. తాలూకా కాంగ్రెసు సంఘము తరపున శ్రీ పి. పుల్లారెడ్డి అహోబిల పంచాయతీబోర్డుఅధ్యక్షులు శ్రీపురుషోత్తంకూడా సన్మాన స్వాగత పత్రాలను సమర్పించారు.

అటుపిమ్మట మద్రాసునుండివచ్చిన నృత్యదర్శకులు శ్రీ వి. శేఖర్, పి. యస్. రెడ్డి, రణధీర్ నృత్యాలను మంత్రి తిలకించారు.

భరతనాట్యం-సినిమానృత్యం

"భరత నాట్యానికి, సినిమానృత్యానికి చాల భేదము మద్రాసునుండి వచ్చిన నృత్యదర్శకులు శ్రీ వి శేఖర్ శర్మ స్థానికంగా జరిగిన తన సన్మాన సభలో తెల్పారు. ఈసన్మానానికి శ్రీ జి తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సన్మానములో శ్రీ కె. యస్. రెడ్డి, శ్రీరణధీర్, శ్రీ యస్.వి ఆర్. రాజు, కుమారి సరోజ, కుమారి రాజేశ్వరి, కుమారి కమల కళాకారులున్నారు.

సన్మాన స్వాగత పత్రాన్ని శ్రీ ఆర్. వి. శేషాద్రి సమర్పించారు.

శ్రీ శర్మ గత పదిసంవత్సరాల నుండి కూచిపూడి నృత్యకళకోసము తన సాయశక్తుల కృషిచేస్తున్నారు. తర్వాత శ్రీ కె. యస్. రెడ్డి మాట్లాడుతూ నేను కళకోసమే చిత్రాలలో చేరాను. కాని కనకంకంటె కళను ఆరాధిస్తున్నాను. నృత్యము చేసేటప్పుడు నాఆనందము చెప్పనలవికాదు తన్మయము చెందేవాడినని మాట్లాడారు.

శ్రీ శర్మ మాట్లాడుతూ "రాక్ యన్ రోల్" నృత్యాలు ఈ నాటి యువకులకు నచ్చింది, కాని అందులో భావనృత్యములేదు. మన ప్రభుత్వము కూడా భారతీయ నృత్య కళలకు ప్రాధాన్యం నిస్తున్నదన్నారు.

శ్రీ జి. తిమ్మారెడ్డి మాట్లాడుతూ మన తెలుగు సినిమానటీనటులుకూడా మన ప్రభుత్వానికి చిన్నపొదుపు ఉద్యమానికి ప్రదర్శనలద్వారా తోడ్పడాలన్నారు. (మా. ని)

——

మెదక్ జిల్లాలో మజ్లిస్కార్యక్రమాలు

అసెంబ్లీలో ప్రస్తావన

హైదరాబాద్, మార్చి 15

రాష్ట్ర శాసన సభలో యీ వేళ ప్రశ్నోత్తరాల సమయంలో మెదక్ జిల్లాయందు మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థ కార్యక్రమాలను గురించిన ప్రస్తావన వచ్చింది.

మజ్లిస్ కార్యక్రమాల్ని గురించి 1958 అక్టోబరులోను మళ్ళీ 1959 ఏప్రిల్ లోను మెదక్ ముస్లింలు దరఖాస్తులు పెట్టుకున్న మాట నిజమేనా అని శ్రీ బస్వమాణయ్యప్రశ్నించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య జవాబిస్తూ అలాంటి దరఖాస్తులు చేరాయనీ అందులో సబ్ కలెక్టరు ముస్లిం అభ్యర్థుల పట్ల పక్షపాతం చూపుతున్నట్లు కూడా ఆరోపించ బడిందనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యీ దరఖాస్తులపై విచారణకేమీ ఆజ్ఞాపించలేదనీ కలెక్టరు మాత్రం విచారణ జరిపారనీ ఆయన అన్నారు. సబ్ కలెక్టరు మెదక్ లోని ఇత్తెహాదుల్ ముస్లిమీన్ కార్యాలయంలో నడుపబడుతున్న ఒక పాఠశాలను సందర్శించినట్లు విచారణలో తేలింది.



నిజామాబాద్ జిల్లా బాంస్వాడ తాలూకా గాలిపూరు గ్రామములో పశువుల పారుడు వ్యాధి నిర్మూలన పథకము అమలు జరుపబడుచుండుటను రాష్ట్రగవర్నరు పరిశీలిస్తున్న దృశ్యము. దీనిలో గవర్నరుతోపాటు జిల్లా పరిషత్ అధ్యక్షు ఉపాధ్యక్షులు కార్యదర్శి గాలిపూరు పంచాయతీ అధ్యక్షులు ఉన్నారు.

ప్రభుత్వోద్యోగులకు పండుగ అడ్వాన్సు

హైదరాబాద్, మార్చి 15

నెలకు రు. 200ల లోపు సంపాదిస్తున్న ఉద్యోగులకు ముఖ్యమైన పండుగ సందర్భాలలో యీయేడాదికుండి అడ్వాన్సులు గ్రాంటు చేయటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ప్రభుత్వ నాన్ - గెజెటు ఉద్యోగులకు, పారిశ్రామిక సంస్థలలో నిష్పాణత్వము కలిగిన కార్మికులకు, తరువ తరగతి సిబ్బందికు అంటే నెలసరి జీతముగానూ కూలిరూపేణాగానూ పనిచేసే (నిపుణతగల లేక నిపుణతలేని) కార్మికులకు దిగువ నిబంధనలను సంతృప్తిపరచిన యెడల ఈ అడ్వాన్సు ఇవ్వబడుతుంది. రోజువారీ పనిచేసేవారు యీ అడ్వాన్సు పొందటానికి అర్హులుకారు. నెలకు రు 150, రు. 200 మధ్య సంపాదిస్తున్న నాన్ గెజెటెడ్ ఉద్యోగులకు రు. 75 లు, నెలకు 50,149 మధ్యవారికి రు. 60లు, నెలకు రు. 49కు లోపలవారికి రు.30లు తీసుకోటానికి అవకాశము వుంది.

కొన్ని షరతులకు లోబడిన తాత్కాలిక సిబ్బందికూడ యీఅడ్వాన్సు తీసుకోటానికి అర్హులు. ఆషరతులు- అడ్వాన్సు తీసుకునేనాటికి 1 సంవత్సరము సర్వీసు కలిగివుండాలి, అడ్వాన్సు తీసుకున్న నెల తరువాతనుండి 8 నెలలోగా పదవినుండి తీసివేయబడనన్న షరతు, ఇంకా అడ్వాన్సు ఇచ్చేముందు అతను శాశ్వత ఉద్యోగులనుండి అవసరమయిన హామీలు సమకూర్చుట.

అడ్వాన్సు పండుగకు రెండు వారాలు ముందుగానే తీసుకోబడాలి. అడ్వాన్సు తీసుకునేనాడు డ్యూటీలో వున్నవారికి, లేక సగటుజీతముపై నెలవులో వున్నవారికి లేక పూర్తి జీతంపై ప్రివిలేజి లీవులోవున్నవారికి మాత్రమే ఇవ్వబడుతుంది.

అడ్వాన్సు జీతపు బిల్లులనుండి మినహాయింపుద్వారా నెలవారీగా ఆరు సమవాయిదాలకు మించకుండా రాబట్టుకోవటము జరుగుతుంది. అడ్వాన్సు ఇచ్చిన నెలగాక తరువాత నెలనుండి యీమినహాయింపు చేసుకోబడుతుంది

ప్రభుత్వము నెలవు ఇచ్చిన ఏ పండుగకయినా ఒక్కొమతము వారికి ఒక్కొ సంవత్సరములో ఈ అడ్వాన్సు ఒకసారి మాత్రమే ఇవ్వబడుతుంది. సంవత్సరములో ఏసంస్థలోని ఉద్యోగికి అయినాసరే ఒకసారికి మించి యివ్వటానికి వీలులేదు. మూడు సంవత్సరాలకు ఎక్కువసర్వీసు కలిగి వున్నవాళ్ళు అడ్వాన్సుపూర్తిగా రాబట్టుకునేలోగా పదవినుండి తీసివేయబడరనే నమ్మకం వుంటే హామీలు లేకపోయినా మంజూరుచేసే అధికారి సమ్మతితో అడ్వాన్సు ఇవ్వవచ్చు.

అడ్వాన్సు ఇచ్చిన తేదీనుండి 8నెలలలోగా పదవినుండి తొలగించబడటానికి వీలున్న తాత్కాలిక సిబ్బంది, పారిశ్రామిక సంస్థలలోని కార్మికులు వగైరాలకు ఇవ్వబడదు.

——

బొంబాయికి బదులు మహారాష్ట్రం

అని వ్యవహరించబడాలని మహారాష్ట్ర శాసనసభ్యులు

బొంబాయి, మార్చి 15

ప్రస్తుత బొంబాయి రాష్ట్రంనుండి గుజరాత్ వేరు చేయబడిన తర్వాత ఇక బొంబాయి రాష్ట్రముగా కాక మహారాష్ట్రగా వ్యవహరింపబడవలెనని బొంబాయి నగరము మహారాష్ట్ర విదర్భ మరియు మరాట్వాడా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత బొంబాయి రాష్ట్ర విభజన బిల్లును అనుసరించి గుజరాత్‌ను విడగొట్టిన తర్వాత బొంబాయి అనే ఈరాష్ట్రము పేరు ఉంటుంది.

——

ఈ నెల 18, 19 తేదీలలో పాలిబండ ఆర్యసమాజ్ వార్షిక సమావేశాలు జరుగుతవి.

ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగాల పరిశీలనకు సమితిప్రత్యేకసమావేశం

22 ఆఫ్రేషియాదేశాలప్రతిపాదన

న్యూయార్క్, మార్చి 15

ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగాల్ని గురించి పరిశీలించేందుకు ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీని ఏర్పాటు చేయాలని ఆసియా ఆఫ్రికా దేశాలు కొన్నికోరాయి.

ఈ ప్రతిపాదన పత్రంమీద 22 దేశాల ప్రతినిధివర్గాల నాయకులు సంతకాలు చేశారు. ఈపత్రం యీనాటి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డుకు అందజేయబడింది. అయితే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికిగాను 42 దేశాల మెజార్టీ ఉండాలి కనుక ఆ మెజార్టీ ఉన్నదీ లేనిదీ తెలుసుకోడానికి ప్రతినిధివర్గాలలో ఓటింగ్ తీసుకోబడుతుందని సమితి అధికారులు అభిప్రాయం వెల్లడించారు.

నవంబరులో ఐక్యరాజ్యసమితి ఫ్రాన్స్‌ను అణ్వస్త్ర ప్రయోగం జరుపవద్దని కోరుతూ తీర్మానించి ఉంది. సహారాలో ప్రయోగం జరిగినపిమ్మట 25 ఆఫ్రేషియా దేశాలు నిరసన ప్రకటన చేసి ఉన్నాయికూడా. ఆతర్వాత కూడా ఫ్రాన్స్ ఒక అణ్వస్త్రాన్ని సహారాలో ప్రేల్చింది. ఇంకా ప్రయోగాలు జరుపనున్నట్లు తెలుస్తున్నది.

అభిప్రాయ సేకరణకు 30 దినాల గడువు. ఆ పిమ్మట ప్రత్యేక సమావేశపు నోటీసుల జారీకై 15 దినాల వ్యవధి నియమావళి ప్రకారం అవసరం. అయినా 42 దేశాల బలం యీ ప్రతిపాదనకు ఉండగలదా అని ఒక సందేహం వ్యక్తపరచబడుచున్నది.

ఈ ప్రతిపాదన పత్రంమీద సంతకాలు చేసిన దేశాలు ఇవి: అఫ్గానిస్థాన్, బర్మా, సిలోన్, ఇథోపియా, మలయా ఫెడరేషన్, ఘానా, గినీ, ఇండియా, ఇండోనీషియా, ఇరాక్, జోర్డాన్, లెబనాన్, లిబేరియా, లిబియా, మొరాక్కో, పాకిస్తాన్, సౌదీ అరేబియా, టునీషియా, సూడాన్, ఐక్య అరబ్ రిపబ్లిక్, యెమెన్.

19 దేశాల ఆఫ్రేషియా జట్టులోని యీదిగువ దేశాలు సంతకాలుంచలేదు: కాంబోడియా, ఇరాన్, జపాన్, లావోస్, ఫిలిప్పీన్స్ థాయిలాండ్, టర్కీ.

——

మున్సిపల్ ఎన్నికల కార్యక్రమం

తేదీల నిర్ధారణ

హైదరాబాద్, మార్చి 15

1960 సంవత్సరపు మున్సిపల్ ఎన్నికల కార్యక్రమము సిద్ధంచేయబడినది. నామినేషన్ పత్రాల స్వీకరించుటకు తుదితేదీ ఏప్రిల్ 27. స్క్రూటిని ఏప్రిల్ 30 న జరుగుతుంది. ఉపసంహరణలకు తుది తేదీ జూన్ 4. నామినేషన్ పత్రాలుఎవరిపైనా నిరాకరింపబడినచో లేక అంగీకరింపబడిన నామినేషన్ పత్రాలిపై అభ్యంతరాలు వచ్చినచో వానిపై అపీల్‌కు జూన్ 9 వ తేదీ నిర్ణయింపబడినది. అవసరమైనచో పోలింగ్ జరుపుటకు జూన్ 26.

——

1961-62 లో వ్యవసాయ వివరాల సేకరణ

కొత్తఢిల్లీ, మార్చి 15

1961-62లో వ్యవసాయ వివరాలు సేకరింపబడగలవని లోకసభలో నేడు వ్యవసాయఉపమంత్రి ఎమ్ వి.కృష్ణప్ప ప్రకటించారు.

రామేశ్వర్ శాంతియా తదితరులు వేసినప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ కృష్ణప్ప ఈ వివరాలు జిల్లా మరియు బ్లాక్ స్థాయిలో సేకరింపబడతాయని అన్నారు. వ్యవసాయ కమతాలువాని ఉత్పత్తి వాడే ఎరువులు వ్యవసాయపు ఖర్చు వచ్చేఆదాయము మున్నగు వివరాలు సేకరిం

సమాచార, రేడియో మంత్రిత్వశాఖ కృషి

న్యూఢిల్లీ, మార్చి 15

"ప్రణాళికకు సహాయపడి మీకు మీరు సహాయం చేసుకోండి" అన్న కార్యక్రమాన్ని విభిన్న మార్గాలలో తీవ్రతరం చేయడం, ప్రయోగాత్మకంగా టెలివిజను ప్రసారాలను ప్రారంభించడం, దేశవ్యాప్తంగా రేడియో గ్రామీణ గోష్ఠులను నిర్వహించడం, భారత యూనియనులలోని దాదాపు అన్ని భాషలలోనూ డాక్యుమెంటరీలనూ, వార్తాచిత్రాలనూ తయారు చేయడం, విద్యాప్రబోధక కార్టూను చిత్రాన్ని విడుదలచేయడం రోడ్లు, రైలు మార్గాలలో సంచార ప్రదర్శన శకటాలను ప్రవేశపెట్టడం "నవభారత నిర్మాతలు" అన్న శీర్షికక్రింద గ్రంథ ప్రచురణ, సెంట్రల్ ఇన్ఫర్మేషను సర్వీసును స్థాపనకు ఏర్పాట్లు పూర్తి చేయడం, 1959-60 లో కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ ప్రధాన కార్యకలాపాలలో కొన్ని.

"ప్రణాళికకు సహాయపడి మీకు మీరు సహాయం చేసుకోండి"

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిర్వహణకు ప్రజలలో ఉత్సాహాన్ని ఇనుమడింపజేయడానికి కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖ యీ కార్యక్రమాన్ని 1959 ఆగస్టులో ప్రారంభించింది. ఈ కార్యక్రమం 1959-60 లో తీవ్రతరం చేశారు. ప్రణాళిక నిర్వహణలో ప్రజల పాత్రను ప్రత్యక్షంగా నిరూపించి, వారికి తెలియజెప్పడం యీ కార్యక్రమంయొక్క లక్ష్యం. ఇప్పటివరకు అందిన సమాచారాన్నిబట్టి యీ కార్యక్రమంపట్ల ప్రజలు చూపుతున్న ఉత్సాహం చాల సంతృప్తికరంగా వున్నది.

రేడియో సౌకర్యాల విస్తరణ

రేడియో ప్రసారాలను అభివృద్ధి చేయడానికి యీ సంవత్సరంలో ఆకాశవాణి కొన్ని క్రొత్తయూనిట్లు నెలకొల్ప బడ్డాయి. మధ్యప్రదేశ్, బొంబాయి, బీహారు రాష్ట్రాలలో రేడియో ప్రసార సౌకర్యాలు పటిష్టం చేయబడ్డాయి. భోపాల్ లో 10 కిలోవాట్లమధ్యపేవు ప్రసారకయంత్రం బొంబాయిలో 20 కిలోవాట్ల మీడియంవేవు ప్రసారకయంత్రం రాంచీలో 2 కిలోవాట్ల షార్టువేవు ప్రసారకయంత్రం నెలకొల్పబడ్డాయి. భారత దేశంలోని మీడియంవేవు ప్రసారకయంత్రాలన్నింటికల్లా శక్తిమంతమైన 100 కిలోవాట్ల మీడియంవేవు ప్రసారక యంత్రం యీ సంవత్సరం జనవరి నుంచి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో పనిచేయడం ప్రారంభమైనది. కిక్కిరిలో ఒక రేడియో స్టేషనూ, ఇంఫాల్ లో ఒక రికార్డింగు స్టేషనూ నెలకొల్పడానికి ప్రాథమిక ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రేడియో గ్రామ గోష్ఠులు

రేడియో గ్రామగోష్ఠుల పథకాన్ని ఆకాశవాణివారు 1959నవంబరునుంచీ దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్నారు. మొదట్లో 864 రేడియో గ్రామ గోష్ఠులు లేక క్లబ్బులు నెలకొల్ప బడ్డాయి. వివిధ రాష్ట్రాలలోని సమాజ వికాస అభివృద్ధి బ్లాకులలో యివి ఏర్పాటు చేశారు. ఒక్కొక్క గోష్ఠి లేక క్లబ్బులో 15 నుంచి 20 మంది సభ్యులున్నారు.

గ్రామప్రాంతాలలో నెలకొల్పే నిమిత్తం రాష్ట్రప్రభుత్వాలకు సబ్సిడీ చేసిన రేడియోసెట్లు ఖరీదు నిమిత్తం సబ్సిడీలు యివ్వడానికి భారత ప్రభుత్వం రూపొందించిన పథకం క్రింద 1954-55 ఆపథకం అమలులోకివచ్చిన సంవత్సరం - నుంచీ 1959 డిసెంబరు వరకూ 50,870 కమ్యూనిటీ సెట్లు వివిధ రాష్ట్రాలకూ సప్లయి చేయబడ్డాయి.

సంగీత కార్యక్రమాలు

ప్రజామోదం విశేషంగా పొందిన వివిధ భారతి లేక అఖిల భారత కదంబ కార్యక్రమం ప్రసారపు గంటలు వారానికి 60 గంటలకు పెంచబడ్డాయి. ఆకాశవాణి సంగీత కార్యక్రమాలలో సగం భాగం శాస్త్రీయ సంగీతానికి కేటాయించబడ్డాయి. జాతీయ సంగీతకార్యక్రమాలు ఇప్పుడు శ్రోతలు మరొకసారి వినడం కోసం నెలకొకసారి శనివారం ఉదయం ప్రసారం చేస్తున్నారు. రేడియో సంగీత సమ్మేళనం ఆరవ వార్షికోత్సవాల సందర్భంలో 120 మంది విద్వాంసులు సంగీత కచ్చేరీలు చేశారు. రేడియో సంగీత పోటీలో 1129 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. లలిత సంగీతం విషయంలో రేడియో సంగీత సమ్మేళనం వార్షికోత్సవాల అనంతరం అనేక లలిత సంగీత కచేరీలు ప్రసారమైనాయి. దేశంలోని అన్నిప్రాంతాలకు చెందిన అన్నిరకాల జానపద సంగీత కళాఖండాలను సేకరించి, ప్రసారం చేయడానికి కృషి కొనసాగుతూనే వున్నది.

వాడుక భాషా కార్యక్రమాలు

రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక విషయాలకు సంబంధించిన ప్రసంగాలూ, చర్చలూ, ఇంటర్వ్యూలూ, గోష్ఠులూగల మొత్తం 10 వేల కార్యక్రమాలు ఆకాశవాణి కేంద్రాలనుంచి అన్ని ప్రాంతీయ భాషలలోనూ ప్రసారమైనాయి.

అరగంట గడువుగల రోజువారీ ఉర్దూ కార్యక్రమం ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో కొంతకాలం క్రిందట ప్రవేశపెట్టబడింది.

వీటన్నింటికితోడు అభివృద్ధి ప్రాజెక్టుల ప్రగతిని వివరించే జాతీయ ప్రబంధాలు, పాటకాలు, సంగీతనాటకాలు, ప్రత్యేక శబ్దచిత్రాలనూ, ఆకాశవాణి గూఢాలుగ ప్రసారం చేస్తున్నది. మహిళలు, బాలలు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, పారిశ్రామిక కార్మికులకూ ప్రత్యేక కార్యక్రమాలు వుండనే వున్నాయి.

వార్తాప్రసారాలు:- ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుంచి ప్రతిరోజూ 28 భాషలలో 70 జాతీయవార్తా వాహినులను ప్రసారంచేస్తున్నది. వీటికితోడు రాష్ట్ర రాజధానులనుంచి ప్రాంతీయ వార్తలుప్రసారంచేయబడుతున్నాయి జైపూరు, పాట్నాలనుంచికూడ ప్రాంతీయ వార్తల ప్రసారం ప్రారంభించబడింది. ఆంగ్లం, హిందీలలో వార్తా శ్రవణికలు, ఢిల్లీ కేంద్రంనుంచీ, ప్రాంతీయ భాషలలో యితరకేంద్రాల నుంచీ ప్రసారమౌతున్నాయి.

ఆకాశవాణి విదేశ వార్తా ప్రసారాలశాఖ రోజుకు 22 గంటలపాటు 16 భాషలలో కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నారు. ఆసియా, ఆఫ్రికా ఖండాలు మనకు అతిముఖ్యమైనవైనా బ్రిటనుతోసహా పశ్చిమ యూరప్ దేశాలకూ, ఆస్ట్రేలియా, న్యూజిలెండులకూ కూడ కార్యక్రమాలు ప్రసారమౌతున్నాయి.

అన్నిరకాల రేడియోలైసెన్సుల సంఖ్య 1959 ఆగస్టు 31 నాటికి 16,84,378. ఈ మొత్తం కిందటేటి మొత్తంకంటె 2.5 లక్షలు ఎక్కువ.

ప్రయోగాత్మక టెలివిజను సర్వీసు

రాష్ట్రపతి 1959 సెప్టెంబరు 15వ తేదీన ఢిల్లీలో ప్రయోగాత్మక టెలివిజను సర్వీసుకు ప్రారంభోత్సవంజరపడంతో ఆకాశవాణి చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైనది. ఢిల్లీకి చుట్టుపక్కల కొన్ని నిర్ణీత సామాజిక కేంద్రాలలో ఆకాశవాణి 20 టెలివిజను సెట్లను నెలకొల్పింది. ఒక్కొక్క కేంద్రంలో 150 నుంచి 200 మంది ప్రసారాలకు హాజరవుతున్నారు. సాంకేతికులకూ, కళాకారులకూ శిక్షణ యివ్వడానికేగాక వయోజనులలో అక్షరాస్యతను పెంపొందించడానికి యీకార్యక్రమం ఎంతగానో తోడ్పడుతున్నది.

ఫిల్ములు

ఫిల్మ్సుడివిజనుపటవృత్తపరిణామాలు" అన్న తొలి కార్టూను రంగుల చిత్రాన్ని తయారుచేసివిడుదలచేసినది. వర్తమాన సం॥లో మరికొంత కృషి జరుగుతుంది. మరికొన్ని ప్రజారంజక చిత్రాలు విడుదలవుతాయి.

ఫిల్మ్సుడివిజను తయారుచేసే అన్ని డాక్యుమెంటరీలు, వార్తా శ్రవణికలు యిప్పుడు 13 భాషలలో విడుదల చేస్తున్నారు. ఆ 13 భాషల పేర్లు:- హిందీ, బెంగాలీ, తమిళం, తెలుగు, కన్నడం, మళయాళం, గుజరాతీ, మరాఠీ, అస్సామీస్, ఒరియా, పంజాబీ, కాశ్మీరీ, ఇంగ్లీషు ఫిల్మ్స డివిజను 1959లో 112 డాక్యుమెంటరీ చిత్రాలను విడుదలచేసింది.

ఇప్పుడు ఫిల్మ్స డివిజను క్రింద 108 ఫిల్ములు నిర్మాణంలోవున్నాయి. ఆమోదించిన నిర్మాతలూ, కంట్రాక్టర్లు 33 ఫిల్ములను తయారుచేస్తున్నారు. ప్రతి శుక్రవారం ఒకవార్తాచిత్రాన్ని విడుదలచేస్తున్నారు. గాంధీ స్మారక నిధి సహకారంతో గాంధీజీని గురించిన ఒక పూర్తి నిడివి చిత్రం తయారీలో వున్నది. గాంధీజీని గురించిన రెండు డాక్యుమెంటరీ చిత్రాలు విడుదల చేయబడ్డాయి.

డాక్యుమెంటరీ చిత్రోత్సవాలు:- డాక్యుమెంటరీ చిత్రోత్సవాలు 1959 డిసెంబరు 25 నుంచీ 1960 జనవరి 7 వరకూ న్యూఢిల్లీలో నిర్వహించబడ్డాయి. ప్రముఖ డాక్యుమెంటరీ చిత్రాలు ఆసందర్భంలో ప్రదర్శించబడ్డాయి. మద్రాసు, కలకత్తా నగరాలలో రిగ్యులర్ మ్యూటినీ ప్రదర్శనలు ప్రారంభించారు. వార్తా చిత్రాలు, డాక్యుమెంటరీల మ్యూటినీ ప్రదర్శనలు ఉత్తరప్రదేశ్, బొంబాయి రాష్ట్రాలలోని నగరాలలో ప్రారంభించారు. వాటిని యిప్పుడు మరికొన్ని జిల్లా ప్రధాన కేంద్రాలకు కూడ విస్తరింపజేశారు.

ఫిల్ముఉత్సవాలు, సినిమాసమీక్షలు

1959వ సం॥లో ఫిల్మ్స డివిజను 32 అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో పాల్గొన్నది. "రాధాకృష్ణ" డాక్యుమెంటరీ చిత్రం 1959 లోని డాక్యుమెంటరీ చిత్రాలలో ఉత్తమమైనదిగా పరిగణించబడింది. రాష్ట్రపతి బంగారు పతకం పొందింది. జర్మనీలో జరిగిన 9వ అంతర్జాతీయ ఫిల్ము ఉత్సవంలో సిల్వర్ బేర్ బహుమతీ శాన్ ఫ్రాన్సిస్కోచలనచిత్రోత్సవంలో గోల్డెన్ గేట్ బహుమతి లభించాయి. ఫిల్మ్స డివిజను తయారుచేసిన డాక్యూ కార్టూ కథ "పర్వతాల పిలుపు", అన్న డాక్యుమెంటరీ చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు వచ్చాయి. పర్వతాల పిలుపు అన్న డాక్యుమెంటరీకి ఇటలీలో 5వ అంతర్జాతీయ క్రీడలు, చలనచిత్రాల పోటీలోకూడ మెడ్లీ లభించింది.

16 మిల్లీమీటర్ల బాల ఫిల్ములూ, 35 మిల్లీ మీటర్ల ఫిల్ములుకూడ బహుమతులపోటీలో పాల్గొనేందుకుపంపబడ్డాయి.

కేంద్ర ఫిల్ము సెన్సారు బోర్డు 1959 జనవరి నుంచి మార్చి వరకూ 881 ఫిల్ములనూ, 1959 ఏప్రిల్ ఒకటి నుంచీ డిసెంబరు వరకూ 2981 ఫిల్ములను పరీక్షించింది.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో

పరిగణన పొందినపత్రికావిలేఖరులు: ప్రభుత్వ పరిగణనపొందిన పత్రికా విలేఖరులు విదేశ స్వదేశ విలేఖరులు కలసి 174 మంది వున్నారు. వారందరూ 18 భారతీయ సంస్థలకూ, 76 విదేశ సంస్థలూ, 8 టెలివిజను, రేడియో ప్రసారశాఖలకూ చెంది ఉన్నారు.

28 మంది స్టిల్ కెమెరామన్లకూ, సినీ కెమెరామన్లకూ కూడా సౌకర్యాలు కల్పించారు.

విదేశ పత్రికా రచయితలు

ప్రపంచంలోపలుప్రాంతాలనుంచి సంపాదకులూ, విలేఖరులూ, పత్రికా రచయితలూ, ఫొటోగ్రాఫర్లూ, వార్తాచిత్రాల, డాక్యుమెంటరీ చిత్రాల కెమెరామన్లూ, బ్రాడ్ కాస్టర్లూ, టెలివిజను కార్యక్రమ నిర్మాతలూ మొత్తం 305 మంది జర్నలిస్టులు 1959 లో భారతదేశానికి వచ్చారు. వారికి సహాయపడేందుకుగాను బ్యూరో ప్రధాన కార్యాలయమూ, ప్రాంతీయ కార్యాలయాలూ వారికి వివిధ సౌకర్యాలు కల్పించాయి.

భారతదేశంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ 5 రోజుల పర్యటన సందర్భంలో 175 మంది విదేశ జర్నలిస్టులూ, కెమెరామన్లూ, రేడియో సిబ్బందితోసహా దాదాపు 400 మంది పత్రికా విలేఖరులకు సౌకర్యాలు కల్పించేందుకు విశేషంగా ఏర్పాట్లు జరిగాయి.

ప్రత్యేక వ్యాసాలు

అధికారికమైన వార్తలను అందజేసేందుకుగానూ, ప్రస్తుత విషయాల పుట్టుపూర్వాలనూ, పూర్వచరిత్రనూ వివరించే ఒక స్వతంత్ర వ్యాసరచనా శాఖను ప్రారంభించారు. "ప్రణాళికకు సహాయం స్వయం సహాయమే", "రమణీయ దృశ్యాలూ, రంజక జీవితం", "మీకుతెలుసా", "ఈనెల విజ్ఞాన విశేషాలు"— గత సం॥పు యీప్రత్యేక వ్యాసాల పరంపరలో పబ్లిక్ రంగంలోని కొన్ని పరిశ్రమలను గురించి వివరిచే "పరిశ్రమలవిశేషాలు" అన్న వ్యాస పరంపర చేర్చారు.

ఎజోసాయిడ్ సర్వీసు

ఎజోసాయిడ్ సర్వీసు పొందే పత్రికలజాబితాలో సమీక్షాకాలంలో మరో 46 వార్తాపత్రికలనూ, పత్రికలనూ జేర్చారు. దానితో యీసర్వీసు పొందే పత్రికలసంఖ్య 746కు పెరిగింది. ఈపత్రికలకు పంపిన బ్లాకుల సంఖ్య దాదాపు 35,000.

ప్రాంతీయ కార్యాలయాలు

కటక్, జలంధర్, బొంబాయి, ఎర్నాకులం, మద్రాసు, బెంగుళూరు, కలకత్తా, గౌహతిలలోని బ్యూరో ప్రాంతీయ కార్యాలయాలు భారతీయ భాషలలోని పత్రికలకు వార్తలు అందజేస్తున్నాయి. ప్రధాన కార్యాలయాన్ని బ్రాంచి కార్యాలయాలతోనూ లేదా ప్రాంతీయ కార్యాలయాలతోనూ కలుపుతూ 15 టెలిప్రింటర్ల యేర్పాటుచేశారు. తెలుగు పత్రికలకు మరింత లాభదాయకంగా సహాయపడేందుకుగాను మద్రాసు నుంచి బ్యూరో తెలుగు శాఖను యిప్పుడు హైద్రాబాదుకు మార్చారు. హైద్రాబాదు ఆఫీసులో ఉర్దూశాఖ కూడా వుంటుంది. కలకత్తా ప్రాంతీయ కార్యాలయంలో హిందీ శాఖను ప్రారంభించారు. బొంబాయి నుంచి టెలిప్రింటర్ మీద వచ్చే మరాఠీవార్తలను నాగపూరు కార్యాలయం పత్రికలకు అందజేస్తోంది.

సమాచార కేంద్రాలు

భారత ప్రభుత్వం ఆధ్వర్యాన న్యూఢిల్లీ, జలంధర్, శ్రీనగర్, హీరాకుడ్‌లలో పనిచేస్తున్న 4 సమాచార కేంద్రాలకుతోడు, ఖర్చు పంచుకునే ప్రాతిపదికపై కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్ర ప్రభుత్వాలచే మరో 9 కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి.

ప్రభుత్వ విధానాలపై పత్రికలూ, ప్రజల అభిప్రాయాలేమిటో మంత్రివర్గానికీ, ప్రభుత్వశాఖలకూ తెలియజేసేందుకుగాను 40 ఇంగ్లీషు దిన పత్రికలూ, 46 పత్రికలలోంచి సుమారు 4 వేలక్లిప్పింగులను ప్రతిరోజూ వివిధ మంత్రిత్వశాఖలలో 233 మందికి పంపుతున్నారు.

ప్రచురణల శాఖ

ప్రజలనుగురించీ, ప్రభుత్వాన్ని గురించీ అధికారికమైన సమాచారాన్ని దేశ, విదేశాలలో ప్రజలకు అందజేసేందుకు కరపత్రాలూ, పుస్తకాలూ, ఛార్టులూ మొదలైనవాటిని తయారు చేసి, పంపిణీచేయడం ప్రచురణలశాఖ బాధ్యత. ఈశాఖ వివిధ మంత్రిత్వశాఖలూ, శాఖల తరఫున 18 పత్రికలను వెలువరిస్తోంది.

పుస్తకాలూ, కరపత్రాలు

1959 ఏప్రిల్ 1 నుంచి డిసెంబరు 31 వరకూ వివిధ భాషలలో 137పుస్తకాలూ, కరపత్రాలూ ప్రచురితమయ్యాయి. మరో 165పుస్తకాలనూ, కరపత్రాలనూ వెలువరిస్తున్నారు. మరో 92ని తయారుచేస్తున్నారు.

1896-97 నాటి మహాత్మాగాంధీ రచనల ఇంగ్లీషు సంపుటిని జనవరిలో ప్రచురించారు. హిందీ సంపుటిని 1959 మే లో ప్రచురించారు.

1959 డిసెంబరు 31 వ తేదీన జాతీయ గ్రంథ సంస్థ తరఫున 20ప్రచురణలు ముద్రితమవుతున్నాయి. వీటికి తోడు ప్రణాళికా ప్రచారానికి సంబంధించిన 85 కరపత్రాలు ఇంగ్లీషు, హిందీ భాషలలోనూ, ప్రాంతీయ భాషలలోనూ వెలువడ్డాయి. బొంబాయి, మద్రాసు, కలకత్తాలలో ప్రాంతీయ పంపిణీ కార్యాలయాలను తెరిచారు.

ఎడ్వర్‌టైజింగ్ దృశ్య ప్రచార శాఖ డైరెక్టరేటు

ప్రదర్శన రైలుపెట్టెను ప్రవేశపెట్టడం, ప్రణాళికా ప్రచారానికి సంచార శకటాలను ఏర్పాటుచేయడం కుటుంబ నియంత్రణ ప్రదర్శనలు యేర్పాటుచేయడం, దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రదర్శనలు యేర్పాటు చేసేందుకు శాఖలను నెలకొల్పడం- యివి యీ శాఖలో ప్రదర్శన విభాగంలో సాధించబడిన అభివృద్ధికి నిదర్శనలు.

ఎగ్జిబిషనుశాఖ వారు ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో ఏర్పాటు చేసిన ఆధునిక భారతదేశం అనే ప్రదర్శనశాల విదేశీ ప్రముఖులు మొదలైన వారి ప్రశంసలను చూరగొన్నది. ప్రజలలోని వివిధ వర్గాలు పరిశీలించేందుకు వీలుగా అడ్వర్టయిజ్మెంట్లను ఆయా దేశభాషలలోని వార్తా పత్రికలలోను యితర పత్రికలలోను ప్రచురిస్తూ వచ్చారు. 1959 డిసెంబరు 31 వరకు మొత్తం 807 వార్తాపత్రికలకు తదితర పత్రికలకు అడ్వర్టయిజ్మెంట్లు యివ్వడం జరిగింది. వాటిలో 600 పత్రికలు దేశభాష పత్రికలు పోస్టర్లు, ఫోల్డర్లు, బ్రాడ్‌షీట్లు, కరపత్రాలు, క్యాలెండర్లు, సినిమా స్లైడ్లు, నియాన్ సైన్లు, సమూహాలు ఛార్టులు వంటి వివిధ రకాల ప్రసార సాధనాలను వినియోగించుకోవడం జరిగింది.

ఫీల్డు పబ్లిసిటీ డైరెక్టరు కార్యాలయం

ఫీల్డు పబ్లిసిటీ తాలూకు సంచార దళాలు మారుమూల ప్రాంతాలలోని గ్రామాలతోసహా పట్టణాల్లోను పల్లె పట్టులలోను తిరిగి, అభివృద్ధి ప్రణాళికలు, ప్రాజెక్టులు, ప్రగతిని గురించి ప్రజలకు వివరించాయి. 1959 ఏప్రిలు-డిసెంబరు మధ్యకాలంలో ఈ సంచార దళాలు 11,560 స్థలాలు సందర్శించాయి. 12,366 ఫిల్ములను ప్రదర్శించాయి. 15,457 సమావేశాలను, చర్చాగోష్ఠులను ఏర్పాటుచేశాయి. ఢిల్లీలో ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో ఒక సమాచార శాలను ఏర్పాటు చేశారు. అక్కడ దేశాభివృద్ధిని గురించిన డాక్యుమెంటరీ చిత్రాలు వారానికి మూడు రోజులు, రోజుకు మూడు సార్లు చొప్పున ప్రదర్శించారు. దీనికి తోడు ప్రణాళికను గురించి సాంస్కృతిక కార్యక్రమాలు వారానికి రెండు సార్లు ఏర్పాటుచేశారు. అలహాబాదు వద్ద అర్ధకుంభ మేళాలోనూ, అజ్మీర్ వద్ద ఉర్సు ఉత్సవాలలోను యిటువంటి ఏర్పాట్లే జరిగాయి.

గేయనాటక విభాగం

నాటకాలద్వారానూ, సాంప్రదాయిక జానపద సంగీతంద్వారానూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికనుగురించి ప్రచారం చేయడం యీశాఖ కర్తవ్యం. 1959 ఏప్రిలు - డిసెంబరు మధ్యకాలంలో దేశం అంతటా, నాటకాలు, గేయాలు, హరికథలు, కీలుబొమ్మలాటలు, కవి సమ్మేళనాలు, జానపద నృత్యాలు మొదలైనవి మొత్తం 1,327 వరకు జరిగాయి.

రిసెర్చి, రిఫరెన్సు శాఖ

రేడియో సమాచార మంత్రిత్వశాఖకూ, దాని వివిధ విభాగాలకూ, ఆయా ప్రముఖ సంఘటనలకు సంబంధించిన పుట్టుపూర్వాలను పూర్వచరిత్రను వివరించే పత్రికలనూ సమాచారపత్రాలనూ అందజేయడం ఈశాఖ ప్రధానకర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని ఈశాఖ యథాప్రకారం నిర్వర్తిస్తూ వచ్చింది. "భారతదేశం వార్షిక రిఫరెన్సు" గ్రంథం 7 వ ముద్రణను యీశాఖవారు 1959మేలో ప్రచురించారు "పూర్వ సమాచార వివరణ" అనే పేరుతో యీ శాఖవారు వారానికి రెండుసార్లు విడుదలచేస్తున్న పత్రాలు రేడియో సమాచార మంత్రిత్వశాఖకే కాక యితర మంత్రిత్వశాఖలకుకూడా చాలా తోడ్పడుతున్నాయి. రేడియో సమాచార మంత్రిత్వశాఖ దాని వివిధ విభాగాలు వినియోగించుకునేందుకు అనువుగా రిసెర్చి, రిఫరెన్సుశాఖ తాలూకు లైబ్రరీని కేంద్ర లైబ్రరీగా రూపొందిస్తున్నారు.

వార్తాపత్రికల రిజిస్ట్రారు

వార్తాపత్రికల రిజిస్ట్రారు 1959 ఆగస్టు 24 న ప్రభుత్వానికి తృతీయ వార్షిక నివేదికను సమర్పించారు. ఆ నివేదికనుబట్టి దేశంలో 1958 డిసెంబరు 31న మొత్తం 6,918 వార్తాపత్రికలు యితర పత్రికలు ఉన్నట్లు తెలుస్తున్నది. పత్రికల యాజమాన్యం అమ్మకాలను గురించి కూడా రిజిస్ట్రారు సర్వే జరిపారు. వార్షిక నివేదికలను, తాము ప్రచురించే సంచికలను బట్వాడా చేయడం విషయంలో వార్తాపత్రికల ప్రచురణకర్తలు యిదివరకు కంటే శ్రద్ధవహిస్తున్నట్లు తేలింది. 1957 లో 3 వేల వార్షిక నివేదికలు అందగా 1958 లో 4 వేల హెచ్చిల్కు వార్షిక నివేదికలు అందాయి.

సమగ్ర ఫొటో శాఖ

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ప్రచురణల విభాగం, అడ్వర్టయిజింగు దృశ్య ప్రచారశాఖ డైరెక్టరు కార్యాలయం తాలూకు ఫొటో విభాగాలన్నిటినీకలిపి 1959 అక్టోబరు 6న సమగ్ర ఫొటో శాఖను ఏర్పాటు చేశారు. నాటినుంచి యీ శాఖ 503 వార్తలను సంబంధించిన చిత్రాలను తీయడమేగాక 114 ఫీచరు సర్వీసులకు చిత్రాలు కూడా తయారు చేసింది.

ప్రజా సహకారం

ప్రణాళికా ప్రచార నిర్వహణలో మంత్రిత్వశాఖవారు అనధికార సంస్థల సహాయ సహకారాలను కూడగట్టుకుంటున్నారు. భారత సేవక సమాజం తాలూకు జనజాగరణ వర్గానికి 12 విశ్వవిద్యాలయాలకు, 72 ప్రణాళికా చర్చాగోష్ఠులకు ఆర్థిక సహాయం అందజేయబడింది. ప్రణాళికనుగూర్చి ప్రచారం చేయడంలో భారత్ స్కౌట్లు, గైడ్‌లు, అఖిల భారత మహిళాసభ వారి సహకారాన్నికూడా సంపాదించడం జరిగింది.

సంచారవైద్యశాలలు భారతదేశంలో వాటిఆవశ్యకత

భారతదేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతోంది. నిజమే. కాని మనమింకా సాధించవల్సినదెంతైనా వుంది. ముఖ్యంగా ఆరోగ్యరంగంలో అఖండమైనకృషి చెయ్యవలసివుంది. ఆరోగ్యరంగంలో పరిస్థితులు చాలా నిరుత్సాహకరంగా ఉన్నాయి. భారతీయుని సగటు జీవితపరిమితి, 1954 నాటి లెక్కల ననుసరించి 32 ఏళ్లు. జనాభాలో మరణించే వారిసంఖ్య సగటున, 1955 నాటి లెక్కలననుసరించి వెయ్యిమందికి 11.7, వీరిలో క్షయ వ్యాధి వాతపడి మరణించేవారిసంఖ్య ఏడాదికి అయిదు లక్షల మంది.

ఇదిలావుండగా దేశంలో యీపరిస్థితుల నెదుర్కొడానికి గల సాధనసంపత్తి ఎంత సంకుచితంగా వుందో చూడండి. 1955-56 నాటి లెక్కల ప్రకారం దేశంలో, 9,833 ఆస్పత్రులూ, 70,152 డాక్టర్లూ, 22,366 నర్సులూ, ఉన్నారు. దేశపు అవసరాలు తీరాలంటే, సత్వరం మనకు, 90 వేల మంది డాక్టర్లు, 80 వేల మంది నర్సులు, 80 వేల మంది మంత్రసానులు 20 వేల మంది హెల్తు విజిటర్లు, 20 వేలమంది శానిటరీ ఇనస్పెక్టర్లు కావల్సి వుంది.

అంటే, భారతదేశంలోకూడా, అభివృద్ధిపొందుతున్న యితరదేశాలలో లాగే యీసమస్య చాలాక్లిష్టతమంగా ఉన్నవాటిలో ఒకటి. దేశంలోఎన్నో ఆస్పత్రులు, ఆరోగ్యసంస్థలుకావాలి, డాక్టర్లుకావాలి. అదిసాధించడానికి కావల్సిన సాధనసంపత్తికూడాలేదు. వీటికితోడు దేశంలో వాతావరణ పరిస్థితులు, భౌగోళిక పరిస్థితులు, మూఢనమ్మకాలు, సమస్యాపరిష్కారానికి ఎన్నోనిరోధాలు కల్గిస్తున్నాయి.

అభివృద్ధి పొందుతున్న దేశాలలో యిటువంటి పరిస్థితి నెదుర్కొడానికి పశ్చిమ జర్మనీ యుద్ధానంతరం ఒక చక్కని పథకం తయారు చేసింది. దీనిని క్లినో మొబీల్ లేక సంచార ఆస్పత్రి పథకం అని పిలుస్తారు. అభివృద్ధి పొందుతున్న దేశాలకి శీఘ్ర గతిలో కావలసిన వైద్య సౌకర్యాలు కలుగజేసి, ఆస్పత్రులు నిర్మించడానికి కావలసిన పెట్టుబడి ఖర్చులు తగ్గించడమే యీ పథకపు ఆశయం.

ఈ కార్యక్రమ నిర్మాణానికి పశ్చిమ జర్మనీ ఆధునికశాస్త్ర, సాంకేతిక రంగాలలో, వైద్య, ఆరోగ్య విషయాలకి సంబంధించిన అంశాలని సేకరించడం మాత్రమేకాక, పశ్చిమ జర్మనీలో పేరుపొందిన రెండు పందల పారిశ్రామిక సంస్థలు తయారు చేసిన అనేక ఖరీదయిన పరికరాలని వినియోగిస్తున్నారు. ఈ క్లినీ మొబీలు కార్యక్రమం అన్ని ప్రాంతాలలోనూ, అన్ని వాతావరణ పరిస్థితులలోనూ ఉపయోగించడానికి అనువుగా వుంటుంది.

ఈ పథకం ప్రకారం సంచారానికి వీలుగల ఆస్పత్రులను మోటార్లలోనూ, రైలుపెట్టెలలోనూ, పడవలలోనూ, పెద్ద పెద్ద నౌకలలోనూ, విమానాలలోనూ, హెలికాప్టర్లలోనూ అవసరాలకి తగినట్లుగా ఏర్పాటు చేయవచ్చు. దీనివల్ల వైద్య సహాయం, వైద్య విజ్ఞానం ప్రతీ ప్రాంతంలోనూ మారుమూలలకికూడా అందచేయవచ్చు. అంతేకాదు ఒక చోట సుస్థిరంగాఉండడానికినిర్మించిన ఆస్పత్రులలో ఎన్ని సౌకర్యాలుఉన్నాయి అవి "క్లీనో మొబీలు" ఆస్పత్రుల వలె అన్ని ప్రాంతాలకు ఉపయోగపడజాలవన్న సంగతి నిర్వివాదాంశం. పెట్టుబడిఖర్చులుకూడాచాలాతక్కువ.

ఈ క్లీనో మొబీల్ ఆస్పత్రులలో అనేక రకాలు అవసరాలకి అనుగుణ్యముగా సంచారానికి వీలయ్యే పద్ధతులలో నిర్మించడానికి వీలుండడంవల్ల వీటి వల్ల దేశంలో ప్రమాదాలు, అపాయాలు అత్యవసర సమయాలూ వచ్చినప్పుడు వైద్య సౌకర్యాలకి ఎక్కువ వీలు కల్గుతుంది. ప్రతి వ్యక్తికి ఆస్పత్రి సౌకర్యాలు కలుగచేయడం సాధ్యమవుతుంది. అదీకాక, యీ సంచార ఆస్పత్రి వాహనాలలో ఫిల్ములు ప్రదర్శించడానికి సౌకర్యాలుఉండడం వల్ల వైద్య, ఆరోగ్య, పారిశుధ్య విషయాలకి చెందిన విజ్ఞానం ప్రజలలో పెదజల్లవచ్చు.

ఈ క్లినో మొబీలు ఆస్పత్రులలో అనేక రకాలవాటిని భారతదేశంతోసహా అనేక దేశాలలో సరఫరా చేశారు. దంత వైద్యానికి ఉపకరించే ఆస్పత్రి నొకదానిని 1956 వ సంవత్సరం ఏప్రిల్ 1వ తారీకున క్రొత్త ఢిల్లీలోని పశ్చిమ జర్మన్ రాయబారి భారతప్రభుత్వానికి బహూకరించారు. అప్పట్లో ఆరోగ్య మంత్రిణిగావున్న శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, దానిని స్వీకరించారు. దంత వైద్యానికి ఉపయోగించే యీ "క్లినో మొబీలు" వాహనం ఖరీదు రెండు లక్షల రూపాయలుంటుంది. దీనిలో ఎక్స్‌రే యంత్రము, ఆపరేషన్లకి గది, పళ్లు కట్టించుకునేవారికి కావలసిన కృత్రిమ దంతాలు తయారు చేసే యంత్రాలు అమర్చిఉంటాయి. దీనిలో కావలసిన శీతోష్ణ పరిస్థితులు ఏర్పాటు చేసుకోవచ్చు. నాల్గు నెలల వరకు సరిపడ్డ మందులు, పరికరాలు నిల్వ చేసుకోవచ్చు.

ఇదికాక, విద్యుచ్ఛక్తిఉత్పత్తిచేసే జనరేటరు, నీరు నిల్వచేసుకోడానికి టాంకు, రేడియో, ఫ్రిజిడైర్, మొదలయినవికూడా ఉన్నాయి. ప్రథమ చికిత్సా సౌకర్యాలుకూడాఉన్నాయి వేడినీరు, చల్లనినీరు ఉన్న కుళాయిలు ఎక్కడ కావల్సిన అక్కడ పెట్టుకోవచ్చు. ఈవాహనాలని అనేకసమావేశాలలో పశ్చిమజర్మన్ ప్రభుత్వం, పశ్చిమజర్మన్ సంస్థల సహకారంతో, చాలాదేశాలకు సరఫరాచేశారు. ఇంచుమించు 70 రకాల సమావేశాలుగల వాహనాలు, కావల్సిన వైద్య సౌకర్యాలతో తయారుచేసి ఉంచారు.

ఈ

అజ్ఞాతవీరుడు

అంబికా చక్రవర్తి

రచన: శ్రీమతి కల్పనాదత్ అనువాదం: శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి

చిటగాంగ్ ఆయుధాగారంపైనజరిగిన సాయుధదాడికిసంబంధించిన చాలామంది నాయకులను నేను చూడనుగూడా లేదు. అట్టివారిలో అంబికా చక్రవర్తి ఒకరు. చిటగాంగు విప్లవవీరుల సంఘంలో బాల్యంనాటినాటిలేత వయసులోవుండి నేను అందులో చేరినప్పుడు నాకుసంభ్రమాశ్చర్యాలూ ఒకవిధంగా సంశయమూ కల్గించినవానిలో కల్లా ఆసంఘంలో అందరూ వయసుముదురనివారై నప్పటికీ పొడుగాటి గడ్డంతాల్చి వుండిన అంబికా చక్రవర్తినిగురించి మాత్రమే. వాళ్ళ భావం ప్రకారం మిగతావాళ్లకన్న ఆగడ్డము మాత్రమే ఆయనను ప్రత్యేకంగా పరిగణింపచేసింది.

ఇంకొక రివల్యూషనరీ (విప్లవాత్మకపు) గ్రూపుగూడా వుండేది. అది మాపార్టీకి భిన్నంగా వుండేది, అనుశీలన్ పార్టీ అన్న పేరుతో. ఆ పార్టీ నాయకులలో ఒకరైన శ్రీ చారుభిక్షాదత్తుడు, అతనికి ఒక కాలు కుంటి. అందునుంచి మాదళంవారిలో కొందరు పిల్లలు ఆదళంలోని పిల్లలు యొక్క డైనా తటస్థించినపుడల్లా "యల్.పి" అని యెగతాళి చేసేవాళ్లు. కాని మాలోని అంబికా చక్రవర్తిగారిగడ్డం, ఆ అనుశీలన్ పార్టీవాళ్లకూ పేరుపెట్టడానికి ఉపకరించింది. వాళ్ళూమావాళ్లనుచూచినపుడల్లా "బియర్డుస్క్వేర్" అని చప్పట్లు చరచేవాళ్లు.అందునుంచి అంబికా చక్రవర్తిని గురించిన వినోదగాథలు తెలుసుకోవలసినవి చాలావున్నవి.

నేను అజ్ఞాతంగా మాస్టర్ దా (సూర్జ్యసేన్)తోపాటువున్నరోజుల్లో అంబికా చక్రవర్తిని గురించి చెప్పుమనేదాన్ని ఛారిని. "అంబికా చక్రవర్తి మనందరిలోనూ ఉక్కుతోచేయబడిన విప్లవవాది. దుఃఖమూ సంతోషమూ యేంకలిగినా చలించేవాడు కాడు. అతనిలో అణుమాత్రమైనా ఉద్రేకమనేది కన్పించదు.అతనిపనుల్లో యెపుడూ సోమరితనంకాని, అశ్రద్ధకాని; మందకొడితనంకాని వుండదు. ఇంకొకరిలో అలాంటి వేమాత్రం కన్పించినా సహించేవాడు కాడు. ఆగ్రిలో గుగ్గిలంలా భగ్గుమనేవాడు. ఆసాయుధదాడి సందర్భంలో దుఃఖాసతన్ని, దాడిజరిపిన తర్వాత నాయకత్వం వహించినవాళ్ళంతా పోలీసుల నివాసాలమీదికి వెళ్ళాలనీ మిగతావారు ఆయుధాగారంమీద దాడిచేయాలనీ కార్యక్రమం నిర్ణయింపబడింది. మేము వేసుకొన్న ప్లాను జయప్రదంగా కొనసాగిన తర్వాత మావాళ్లు విజయోత్సవాలు జరుపుకోడానికి సన్నాహాలు ఆరంభించారు. అంబికా చక్రవర్తికి యీ ఆర్భాటం ఏమాత్రం ఇష్టంలేదు. అందరినీ పిలిచి "యీ ఉత్సవాలు తర్వాత చేసుకోవచ్చును కాని ముందు పోలీసుల బ్యారకులమీదికి దాడి నెడలండి" అన్నాడు. ప్రతివాడూ తమ ఉత్సవాల తొందరపాటుకుసిగ్గుపడి ఆవుత్సవాలు విరమించుకున్నారు.

అంబికాచక్రవర్తి సాహసకృత్యాల్ని గురించి యెన్నెన్నో అత్యాశ్చర్యకరమైన కథలు విన్నాను. 1924 వ సంవత్సరంలోనో లేక 1926 లోనో చిటగాంగులోని "బహదర్ హాట్" ప్రాంతంలోని ఒక ఇంటిని పోలీసువారు చుట్టేసుకున్నారు. మాస్టర్ దానుర్జయసేన్, అంబికా చక్రవర్తి మరికొందరు అపుడాఇంట్లో వుండినారు. ఆఇంట్లోవారు తుపాకి మందులు పగ్గెరాల నిర్మాణం చేస్తున్నారు రహస్యముగా. ఎలా పసిగట్టారో పోలీసులు గట్టి పట్టుదలతో చుట్టుముట్టేసుకుని అక్కడే బైఠాయించారు. మావారు అక్కడినుంచి తప్పించుకోడానికి ప్రయత్నించేసరికి పోలీసులు కాల్పులు ఆరంభించారు. మావారు బదులుగా కాల్పులూ సాగించారు. రైఫిళ్లుపయోగించారు. సగం సగం తయారైన బాంబులూ కురిపించారు. దానితో అక్కడినుండి తప్పుకోడానికి సందుదొరికి వెనుకనుంచి పోలీసుల తుపాకి కాల్పులు అవిచ్ఛిన్నంగా సాగుతున్నాకూడ దాడు తీశారు. అంబికా చక్రవర్తి కాలుజారి ఆపరుగెత్తడంలో ఒక మురుగు కాల్వలో పడ్డాడు. అతన్ని బయటికితీసి చూసేసరికి తుపాకి గుండ్లు దూసుకపోయి జల్లెడలాగైంది వళ్ళంతాను. ప్రాణంతో వున్నాడా లేడాఅనేదే కష్టతరమైంది నిర్ణయించుకోడానికి. పోలీసులకు పట్టుబడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న తర్వాత కోర్టు విచారణకు పంపబడినాడు.

కోర్టులో విచారణలో తానప్పుడు ఆవీధివెంట వెళ్ళుతుండగా పోలీసులు తుపాకులతో కాల్చారని వాంగ్మూలం ఇచ్చాడు. బహదర్ హాట్ లోని ఇంటిని పోలీసులు నుట్టుముట్టినపుడు తానాయింట్లోలేనేలేనని వాదించాడు. చిటగాంగులోని గౌరవ ప్రముఖులు అనేకులు యిందుకు సాక్షులుగా నిలబడి "అలిబీ" ఇచ్చారు. పోలీసుల బారినుండి రక్షణ అవసరమైనపుడల్లా చిటగాంగు పురప్రముఖులు అంతగా గౌరవించి అడ్డుకొని అంబికా చక్రవర్తిని కానీ మాదళంలోని యితరులను కానీ కాపాడేవారు.

చిటగాంగుఆయుధాగారంమీదిదాడి తర్వాత "జలాలాబాద్" గుట్టలలో జరిగిన పోరాటంలో అంబికా చక్రవర్తి తీవ్రంగా గాయపడినాడు. తుపాకి గుళ్లు అతని తలగుండా దూసుకొనిపోయినవి. అనుచరులందరూ అతను అపుడు చచ్చే పోయినాడని వదలిపెట్టి! వెళ్లినారు. కాని అతను పడిపోయింది మూర్ఛతో మాత్రమే! ఆరాత్రిపూట చల్లని గాలికి స్పృహవచ్చింది కాని అతి నీరసంగా ఉన్నాడు. గాయాలబాధ అపుడు తెలిసివచ్చింది. అయినా మూల్గకుండా ఒక్క అంగుళం మేనైనా కదలలేనంగా అయినాడు; ఆ భాధకు "తాను నిజంగా బ్రతికే ఉన్నానా అని తనకు తానే అనుమానపడినాడు. నిజంగా తాను మనిషేనా లేక దెయ్యమా అనుకున్నాడు కూడ. మెల్లగా చేతిని కాస్త కదిలించి చూచాడు. తలను పట్టుకున్నాడు. ఆకదలికతో నంటిమీది గాయాలనొప్పి కనిపించింది. నొప్పి గ్రహించేశక్తి ఉన్నదే? ఇదినిజమైననొప్పిమాత్రమే. బ్రతికే ఉన్నానైతే దయ్యాన్నికాదు అని అనుకొని మెల్లగా లేవడానికి యత్నించాడు, లేచి మెల్లగా నడవసాగాడు. కాళ్లు పట్టుతప్పి ఆ గుట్ట క్రిందఉండే ఒక కుంటలోకి దొర్లిపడ్డాడు. ఆనీటి చల్లదనంతో కొంత శరీరంలో దాహం, ఆరాటం చల్లబడ్డాయి. లేచి మెల్లగా ఊళ్ళోకి అలాగే నడచివచ్చాడు మెల్లమెల్లగా కుంటుతూఅక్కడక్కడకూర్చుంటూ.

ఆయుధాగారదాడితర్వాతఅంబికా చక్రవర్తి హతమైనాడన్న పుకారు పొక్కింది. వూళ్లోఅందరూఅనడంతో మేమూ నిజమే అనుకున్నాము. తర్వాత ఆకస్మాత్తుగా పొటియా అనే పల్లెటూరిలో అంబికాచక్రవర్తి అరెస్టు అయినాడని వార్త వచ్చింది. పట్టరానంత ఆనందంతో ఉప్పొంగిపోయాం. ఆ జరిగినకథ అంతా మాస్టర్ దా తర్వాత తర్వాత మాకు తెలిపాడు.

జలాలాబాద్ గుట్టలనుంచి వెళ్ళిపోయినతర్వాత అంబికా చక్రవర్తి ఒక ఇంట్లోదాక్కున్నాడు. కానిపోలీసులు అతనున్నయింటిప్రక్కయింటిని చుట్టుముట్టినారు. అతనున్న ఇంటిప్రక్కనే ఉన్న ఒక ఊబగడ్డితో నిండుకొనివున్న కుంటలో ఒక్క పూర్తిపగలూ ఒక పూర్తిరాత్రంతా ముక్కుమాత్రం బయటకుంచి మునిగి కూర్చున్నాడు. ఆతుపాకి కాల్పులవల్ల రక్తహీనుడై తీవ్రగాయాలతో బొత్తిగా దుర్బలుడై పోయినాడు. అంతకాలం అలా నీళ్ళలోవుండడం కారణంగా శైత్యం చేసింది. దగ్గితే గడ్డలుగడ్డలు రక్తం పడసాగింది. అతనిస్థితి మావారి కందరికీ పెద్ద బెడద్దై పోయింది; మాకందరికీ అతనిస్థితి చూస్తుంటే ఊరఁక్షతం అనే వ్యాధికి గురై వుంటాడని అనుమానంకల్గింది. కాని చక్రవర్తిమాత్రం తన కేతీవ్రవ్యాధీ లేదని మాతో వాదించేవాడు. చావుఅంటేఅంతగా దిగులుపడి గందరగోళం చేయడం అతను సహించలేక పోయినాడు. అతన్ని ఆవరించుకున్నదీర్ఘరుగ్మత్తకొంతకాలానికి అతన్నికూడ చికాకు పరచింది. అప్పటి ప్రచ్ఛన్నంగా రహస్యంగా వుండవలసిన పరిస్థితిలో అతన్ని అంటిపెట్టుకుని వుండడమూ పెద్ద చిక్కైపోయింది. అయినా అతని పరిచర్యలకు ఒకరం వుండక తప్పలేదు. అందుకని తారకేశ్వర్ దస్తిదార్ అందుకు యేర్పాటు చేయబడినాడు. అంబికా చక్రవర్తి, తారకేశ్వర్ దస్తిదార్ యీ యిద్దరూ ఆప్తస్నేహితులు.

వేక్ ఫారెస్టు (నార్త్ కెరొలైనా) లోని తన సొంత ఇంటిని, మనుగుని సహాయంతో బాగుచేసుకొంటున్న హెండ్రిక్స్.

ట్యూనిస్ లైబ్రరీకి భారతీయ గ్రంథాలు

న్యూఢిల్లీ, మార్చి 15

మొరాక్కోలోని భారతీయ రాయబారి, శ్రీ ఆర్. గోబర్ధన్, ట్యూనిస్ లోని జాతీయ లైబ్రరీకి మార్చి 12 వ తేదీన భారత ప్రభుత్వం తరఫున 44 పుస్తకాలు బహూకరించారు.

గ్రంథాలయాధికారి, డాక్టరు ఓత్మన్ కాక్ గ్రంథాలను స్వీకరిస్తూ యీ బహూకరణతో ఉభయదేశాల సాంస్కృతిక సంబంధాలలో ఒక నమ్మకం ప్రారంభమైనదన్నారు.

భారత రాయబారి, శ్రీ గోబర్ధన్, ప్రత్యుత్తరం యిస్తూ, ఉభయదేశాల మధ్య సంబంధాలను మరింత సన్నిహితం చేయడానికి తాము కృషి చేయగలమన్నారు.

డి. డి. టి. కొనుగోలుకు ధనసహాయం

అమెరికాలోని తమసంస్థద్వారా, 1960-61లో వాడకానికి అవసరమైన 17,560 టన్నుల డి.డి.టి.ని తెప్పించుకొనే నిమిత్తం అమెరికా సాంకేతిక సహకార సంస్థవారు 1,18,58,000 డాలర్ల (రూ. 5.64 కోట్లు) ధనం సమకూర్చడానికి అంగీకరించారనీ, ఈ డి.డి.టి.ని అమెరికానుంచే సేకరించడం జరుగుతుందనీ, ఆరోగ్యమంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ లోకసభలో శ్రీ ఎల్. ఆభాసింగ్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

నేప్ పళ్ళూ ద్రాక్షపళ్ళూ వగైరాలు అతనికోసం తేబడేవి. కాని అవి ససేమిరా తినేదిలేదని మూర్ఖపు పట్టుపట్టాడు; పళ్లెంలోపెట్టి మందుంచితే తీసుకెళ్ళండి నాకక్కరలేదని తారకేశ్వరునిముందుకు నెట్టేవాడు. అతన్ని తినమని ఇంతమూర్ఖమాతనకుఊరఁక్షతం జబ్బు లేనేలేదని నిరూపించడానికట. పండ్లు తినవలిసిందని తారకేశ్వరుడు యెంతగానో వాదించాడు. బ్రతిమాలాడు. చివరకు ప్రయోజనంలేక కిటికీగుండా అవతలికి పారవేశేవాడు కనబడకుండా అతనికి. తర్వాత చాలా స్వల్ప వ్యవధిలోనే అతను అరెస్టుచేయబడి జైలుకుతీసుకపోబడినాడు. అప్పటికి ఇంకా దగ్గితే రక్తం పడుతూనే వుండేది. జైళ్ళ డాక్టరు అది ఊరఁక్షతం వ్యాధి అని నిర్ణయించాడు. అంతతో అంబికా చక్రవర్తి విచారణ వాయిదా పడింది. ఈకేసుకు తోడు యింకొకకేసుకూడ అతనిమీద మోపబడింది. అసలుకేసు విచారణపూర్తయిందిఅందునుంచిసూరీ జైల్లో కొంతకాలం వుంచబడినాడు అతనివిచారణ జరిగేకాలంలో నేను ప్రచ్ఛన్నముగా వున్నాను. అతనివిచారణగురించి మాస్టర్ దాను విచారించాను. అతను దృఢవిశ్వాసంతో చక్రవర్తిని వురితీయలేరు. అసలు మృత్యువునే చక్రవర్తి అన్నిసార్లు మోసం చేశాడు. ఈసారిగూడగెలిచితీరుతాడు అన్నాడు. చిటగాంగులోని అందరూ అలాగే అనుకున్నారు.

ప్రత్యేక న్యాయస్థానంవారు మరణదండన విధించారు చక్రవర్తికి. కాని అపీలులో హైకోర్టువారు ఆతీర్పును మార్చారు' హైకోర్టులో చక్రవర్తివైపు ఫిఫెన్సువాదం ఏమిటంటే "సదరు ఆయుధాగారంమీద దాడిలో కేసువిషయంలో పోలీసువారు నేరస్థులుగా పేర్కొన్నలిస్టులో చక్రవర్తి పేరు లేదు. ఆకేసులో అతనిమీద ఛార్జిషీట్ లేదు. అందుగురించి ఆకేసులో చక్రవర్తిని చేర్చడం చట్టవిరుద్ధము. అంతేకాకఅంబికాచక్రవర్తి చచ్చిపోయినట్లుగా ప్రజలు అందరూ ఆనడమేకాకుండా ప్రభుత్వంకూడ చచ్చినాడని ధ్రువపరుస్తూ అధికార ప్రకటనకూడచేసింది. కాబట్టి చనిపోయినట్లు ధృవీకరింపబడిన వ్యక్తి శిక్షార్హుడుకాడు. అతను నిర్దోషియే. కనుక ట్రిబ్యూనల్ వారి మరణదండన చట్టవిరుద్ధము," అని హైకోర్టు వీరివాదం అంగీకరించినది కాని మరణదండనను ఆజన్మాంతశిక్షగా మార్చి తీర్పు చెప్పింది.

అప్పటినుండి 15 సం॥రాలు జైలు జీవితము అతనిఆరోగ్యాన్ని పూర్తిగా క్రుంగతీసింది. ఇటీవల విడుదలై ఆజేలునుంచే వచ్చినవారు కొందరు చక్రవర్తికి తగినచికిత్సా సౌకర్యాలు లేకపోతే చాలాకాలం బ్రతికేదూపులేదని చెప్పినారు. కొన్నిమాసాలైనా సజీవంగా వుంటాడో లేడోకూడ సంశయించాల్సిన స్థితికి జారిపోయినాడు. అనుభవశాలి అయిన యీవిప్లవవీరుడు తన అద్భుతమైన స్థితప్రజ్ఞ- అమానుష ధైర్య సాహసాలతో అనేకపర్యాయాలు మృత్యువునే యెదిరించి బ్రతికాడు. కాని యీనాడు శరీరపాటవం క్షీణించింది. శిథిలమైన ఆరోగ్యంతో వున్నాడు. మృత్యువును యీ సారి గెలుస్తాడో లేదో? గలవడమనేది ప్రజల చేతుల్లోవుంది. అంతే ఆశించుదాం. వేచివుందాం.

అంతర్జాతీయ వ్యవసాయ ప్రదర్శనము

మనరైతు తెలిసికొనవలసిన విషయములు

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనము నకు 30 లక్షల ప్రేక్షకులు వేంచేసిరి. యింతగొప్ప ప్రదర్శనము నాలా ఉపయోగకరముగా ఉన్నదని విద్యార్థులు ఆర్థికశాస్త్రవేత్తలు వ్యవసాయసలు చెప్పుచున్నారు. అమెరికా వ్యవసాయాభివృద్ధి ప్రపంచ ప్రజల మెప్పు పొందినది. వ్యవసాయం ఒక పరిశ్రమగా అభివృద్ధి నొందినది. 10 కి 20 అనగా 20 శాతం ప్రజలు వ్యవసాయరంగంలో పనిచేయుచున్నారు. నూటికి 12 శాతంమాత్రము రైతులుగా గాఉన్నారు. పరిశ్రమాభివృద్ధి, వ్యవసాయవృద్ధి కలిగి జరిగినది. కమతము విస్తీర్ణము పెరిగినది. కమతం సగటు 250 ఎకరములు. 50 యకరములకు తక్కువ కమతము లేదని చెప్పవచ్చును. వ్యవసాయం పూర్తిగా యంత్రాలమయం. కాని లాభరంగం కుటుంబం వ్యక్తి పంచుకొనును. ప్రాంతాలవారీగా జిల్లాలవారీగా పంటలు నిర్ణీతపద్ధతిని పండించెదరు. కుటుంబము ఆహారము, (ఉత్పత్తి) స్నేహము, స్వేచ్ఛ వారి ఆదర్శములు. సహకార బ్యాంకుల ద్వారా ద్రవ్యము రైతుకు పూర్తిగా సరఫరాఅగును. వ్యవసాయమునకు పెట్టుబడి పూర్తిగా అమెరికా రైతుకు సకాలంలో దొరకును. మనదేశంలో పెట్టుబడి, ఎరువులు, సకాలంలో దొరకనందున పంటలు తక్కువగా పండుచున్నవి.

అమెరికారైతులు 1930లో 84లక్షల టన్నుల రసాయనఎరువులు వాడినారు, 1958లో 258 లక్షల టన్నుల రసాయనిక ఎరువులు వాడినారు. కంపోస్టు ఎరువులు, పచ్చిఎరువులు,సస్యపరివర్తన శాస్త్రరీత్యా జరుగుచున్నవి. భూసారరక్షణకొరకు అన్ని పనులూచేయుచున్నారు. మనతల్లిఅయిన భూమి మన నాగరికతను కాపాడి, ఆహారమును ఇచ్చుచున్నది.భూమికొట్టుకుపోకుండా అడ్డకట్టలుకట్టి, భూసారమును కాపాడుట.

అన్ని విధముల భూసారమును పెంచుట, అనగా పచ్చిఎరువులు. జీలుగ, పిల్లిపీసర, జనుము పెంచి భూమిలో దున్ని భూసారము పెంచుట జరుగును.

ఇతర ప్రదర్శనములలో శాస్త్రపరిశోధనా ఫలితము విరివిగా ప్రచారముచేయబడినది. ప్రపంచములో విత్తనపరిశోధనాకేంద్రములుచురుకుగా పనిచేయుచున్నవి. అనేకరకములైన గోధుమ నూతనరకము హెచ్చుపంటను యిచ్చుచున్నవి. మొక్కజొన్న, జొన్న, వరి పంటల పరిశోధనా ఫలితములవలన అనేక నూతనరకముల విత్తనములు కనుగొనబడినవి. ఇండియాలో గోధుమపంటమీద, వరిపంటమీద చెరకుమీద చాల లాభదాయకమైన పరిశోధనలు జరిగినవి. ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రములు మంచిరకములైన ఎక్కువ పంట పండు విత్తనములను రైతులకు పూర్తిగా సకాలములో ఇవ్వవలెను. గ్రామాలలో నాగలికి సరిపోయిన భూమికాని, వనరులుకాని రైతులకు కనబడవు. చిన్న విభిన్నమైన విస్తీర్ణములలో తక్కువ పంటలు పండుచున్నవి. వ్యవసాయంతోపాటు పాడి ఆవుల పెంపకము, గేదెల పెంపకము మన సహజ ధర్మము. మిశ్రమ వ్యవసాయమే లాభదాయకము.సముద్ర తీరములలో మత్స్యపరిశ్రమకు మన దేశంలో చాల తావుకలదు. కోళ్లపరిశ్రమకు యింకను తావుకలదు. మధ్య భారత్ రాష్ట్రంలో జనాభా చదరపు మైలుకు 159 మంది మాత్రమే. వ్యవసాయ అభివృద్ధికి యీరాష్ట్రంలో గొప్ప అవకాశములు కలవు. రాయపూర్, బిలాస్పూర్ ప్రాంతముచూడదగినది. తెలిసి నేర్చి పంటలు అధికముగా పండించి పాలను వృద్ధిచేసి దేశదారిద్ర్యమును పారద్రోలవలెను.

రైతు-ధరలు

అనేకగొప్పవిద్యుచ్ఛక్తికేంద్రములు పూర్తిఅగుచున్నవి. నాగార్జునసాగర్ వంటి గొప్ప నీటి పారుదల ప్రాజెక్టులు త్వరలో పూర్తిఅగును. దేశీయ పెట్టుబడిలో ప్రజల క్షేమము కొరకు మన పంచవర్ష ప్రణాళికలలో ఆహార ఉత్పత్తికి నీరు ఇచ్చుటకు మన దేశం కోట్లు ఖర్చుచేయుచున్నది.

ధరలు విపరీతమై అన్ని ఆహారదినుసులకు వెల పెరుగుచున్నది. ఆలోచించవలెను. ప్రజలలో పూర్తిపోషణకరమైన ఆహారం అందుబాటులో ఉన్నగాని సంతోషంలేదు. ధర తగ్గితీరవలెను. పంటకోతలలో నేగోధుమ, బియ్యం అంతులేని ధరలకు పెరిగినవి. పాలధర పెరిగినది.

గ్రామీణ జీవితంలో సౌమ్యత, సిగ్గు, సత్యము పెరిగినకాని యీధరలు తరుగవు. మధ్యతరగతి వారిస్థితి నాల బీదరికము పాలు అయినది. వ్యవసాయ అభివృద్ధికిగాను 900 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చుపెట్టినను ఇంతవరకు భారత భారతగానే వున్నది. దీనికి కారణములను అన్వేషించవలెను.

గ్రామజీవనములో మన దేశంలో నూటికి 70 మంది వ్యవసాయంమీద ఆధారపడివున్నారు. కాన ఇతర దేశములవలె నేభారీయంత్రములు యిక్కడ పనికిరావు. ప్రజలందరకు తిండి, బట్ట, పని, కుటీరపరిశ్రమలు వ్యాపాయికులు కల్పించవలెను.

-డా॥ వాడపల్లి మురహరిరావు.

సాగర గర్భాలలో దాగిఉన్న ఖనిజసంపద

వెలికితీసే అవకాశాలు

వాషింగ్టన్, మార్చి 15

ఇంతవరకూ భూగర్భాలలో మాత్రమే లభిస్తున్న అనేక ఖనిజాలు ఇకముందు సముద్ర గర్భాలలోకూడా లభించవచ్చును. ఇంకానీవైనా కొత్త ఖనిజాలుకూడా దొరికితే దొరకవచ్చును. 1957-58 సం॥రాలలో అంతర్జాతీయ భూ భౌతిక పరిశోధనల సందర్భంలో తెలియవచ్చిన అనేక విషయాలను బట్టిశాస్త్రవేత్తలుఇప్పుడు ఇట్లా అని నమ్ముతున్నారు.

అమెరికా విజ్ఞాన శాస్త్ర జాతీయ అకాడమీ శాలూకు సాగర శాస్త్ర సంఘం ఇటీవల విడుదల చేసిన ఒక నివేదికలో సముద్రగర్భాలలో లభించే ఖనిజాల ప్రాముఖ్యాన్ని గురించి నొక్కి చెప్పింది.

సముద్రాలలో సమృద్ధిగా ఉన్న ఖనిజాలలో కొన్ని ప్రపంచ 5 ఖండాల భూభాగానికి అనుకుని ఉన్న తీర జలాలలోకూడా ఉన్నట్లు శాస్త్రవేత్తలు ఇదివరకే కనుగొన్నారు. వాటిని గురించి పరిశీలనలు జరిపారు. ఈ తీర జల విస్తీర్ణం 1,20,00,000 చదరపు మైళ్ళు ఉంటుంది.

భూమిమీదగల ఆర్గానిక్ పదార్థాలనేకం పరపు నీటికి, వరదలకు కొట్టుకొని వచ్చి సముద్రాలలో కలుస్తుంటవి గనుక తీరజలాలలో ఈ ఖనిజాలలో ఎక్కువ భాగము వీటివల్ల తయారైనవి. ఇట్లా భూమి నుండి కొట్టుకుపోయి సముద్రంలో కలవటం కోట్ల సంవత్సరాలుగా జరుగుతున్నది.

వీటిల్లో నూనె పదార్థాల గురించి ఇప్పటికి మిగతా ఖనిజాలకంటే బాగా తెలిసింది. ప్రపంచంలో పెట్రోలియం పదార్థాల తయారీకి యీ తీర జలాలలోని ఖనిజ పదార్థాలు ఉపయోగపడుతున్నవి. ఇప్పుడు చేతనైన ఉత్పత్తి పద్ధతుల ద్వారానే ఒక్క అమెరికాను అంటిఉన్న సముద్రతీర జలాలనుంచే 2,00,00,00,000 (2 వేల కోట్ల) బారెల్సు క్రూడ్ ఆయిల్, 15,00,00,00,000 (15 వేల కోట్లు) ఘనపుటడుగుల నేచురల్ గ్యాస్‌ను ఉత్పత్తి చేయవచ్చునని అంచనా వేశారు. అమెరికాకు గల మిగతా నిర్వాలలో ఇది 20 శాతం.

అమెరికన్ విజ్ఞానశాస్త్ర జాతీయ అకాడమీ అంచనాలనుబట్టి మెత్తము ప్రపంచ భూభాగానికి అంటిఉన్న ఈ తీరజలాలనుంచి 40,000,00,00,000 (40 వేల కోట్లు) బారెల్సు క్రూడ్ ఆయిల్ లభించగలదు.

అయితే సముద్ర గర్భాలలో దాగిఉన్న అనేక ఖనిజసంపదలలో నూనె ఒకటిఅని ఈనివేదిక తెల్పింది.

లోతుసముద్రాలఅడుగుభాగాల్లో కొన్ని కోట్లా పెద్ద పెద్ద మొత్తాల రాగి, కోబాల్టు, నికెల్ వగైరా ఖనిజాలతో కప్పిఉన్నట్లు తెలుస్తున్నదని యీ నివేదిక అన్నది. అయితే యీ లోహాలు సాసిరకపు లోహాలు. కొన్ని సాంకేతిక సమస్యలను పరిష్కరించుకోగల్గితే, లోతు సముద్రాల అడుగు భాగాలనుంచి లాభసాటిగా అనేక ఖనిజాలు త్రవ్వితీయవచ్చునని ప్రాథమిక పరిశీలనలవల్ల తేలింది.

హంగెరీ రాయబారి

రాష్ట్రపతికి అధికారపత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 15

భారత దేశంలో హంగెరీ రాయబారిగా నియమించబడిన డాక్టర్ లాస్లో కెర్జీ యీవేళ రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతికి అధికారపత్రాలు సమర్పించారు. విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎస్. దత్ ఆయనను రాష్ట్రపతికి పరిచయం చేశారు. ఉభయదేశాలలోనితమరాయబార కార్యాలయాలను రాయబారకార్యాలయాల స్థాయికి పెంచాలని నిర్ణయం జరిగిన అనంతరం భారతదేశంలో హంగెరీ ప్రజాస్వామ్య రిపబ్లిక్ రాయబారిగా రావడము తనకెంతో ఆనందంగావుందని హంగెరీ రాయబారి డాక్టర్ కెర్జీ రాష్ట్రపతికి తన అధికార పత్రాలను సమర్పిస్తూ అన్నారు. సాంఘిక వ్యవస్థలు వేరయినప్పటికీ, పరస్పర ప్రయోజనార్థం ఉభయ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించుకునేందుకు యింకా అవకాశాలున్నాయని తమ ప్రభుత్వం విశ్వసిస్తోందని కూడా ఆయన చెప్పారు. అన్ని దేశాలతోనూ స్నేహపూర్వక సంబంధాలను నెలకొల్పుకోవాలని తమ వాంఛ అనీ, శాంతి సాధన కృషిపట్ల శ్రద్ధ వహించి యుద్ధ భయాన్ని రూపుమాపాలనీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ యీ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

మద్రాసు - బెంగుళూరు రోడ్డు మార్గంలో సరుకుల రవాణా సర్వే

న్యూఢిల్లీ, మార్చి 15

ప్రణాళికా రచనా సంఘంచే శ్రీ కె. సి. నియోగి అధ్యక్షతక్రింద నెలకొల్పబడిన రవాణా విధానం, సమన్వయ సంఘం రోడ్డు మార్గాలలో రవాణా అయ్యే సరుకుల మొత్తం, సరుకుల రకాలను గురించి కొన్ని నిర్ణీత మార్గాలలో సర్వేలను జరుపుతున్నారని ఆ సంఘం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఆ ప్రకటనలో యింకా యిలా వున్నది: అమృతసర్-ఢిల్లీ, ఢిల్లీ - కాన్పూర్, కలకత్తా-పాట్నా, బొంబాయి - బెంగుళూరు మార్గాలలో సర్వేలు పూర్తయినాయి. మద్రాసు - బెంగుళూరు మార్గంలో సర్వే మార్చి 16 వరకూ సాగుతుంది. వివరాలను సేకరించడానికి మొత్తం 10 పరిశీలనా కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. అందులో రెండు ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరుజిల్లాలో నెలకొల్పారు. అన్ని లారీలు, ట్రాక్టరు-ట్రైయిలర్లూ ఆ కేంద్రాలవద్ద నిలుపు చేయబడి రవాణాఅయ్యే సరుకుల మొత్తం, సరుకుల రకాలూ, లారీల పరిమితులు పరిశీలిస్తున్నారు. లారీల డ్రైవర్లూ,యజమానులూ యీకృషిలో సహకరించగలరని ఆశించబడుతున్నది.

జె. జె. ఉపయుక్త కళల సంస్థ రజతోత్సవం

ఈ నెల 12 నుంచి 18 వరకూ సర్ జె. జె. ఉపయుక్త కళల సంస్థ రజతోత్సవం జరుపుకుంటోంది. ఈ సంస్థ సాగించిన ఉత్తమ కృషికి పరిగణనగా యీ సందర్భాన్ని పురస్కరించుకొని తంతి, తపాలా శాఖ ప్రత్యేక తపారా ముద్రను ఉపయోగిస్తుంది.

బొంబాయిలో జనరల్ పోస్టాఫీసులో పోస్టు చేయబడిన తపాలుపైనా, అక్కడకు యితర ప్రాంతాలనుంచి వచ్చే తపాలుపైనా యీ వారంలో యీ ప్రత్యేక ముద్రను వేస్తారు.

బొంబాయిలోని సర్ జె. జె. ఇన్స్టిట్యూట్ ఆఫ్ అప్లైడు ఆర్టు రజతోత్సవాలు మార్చి 12 న జరిగాయి. ఆ సందర్భంలో ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ యీ క్రింది సందేశాన్ని పంపారు:

"మీ సంస్థ రజతోత్సవాల సందర్భంలో నా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఆ సంస్థ లోగడ ప్రశంసనీయమైన కృషిని నిర్వహించింది. ఇకముందు అంతకుమించిన కృషిని కొనసాగించగలదని ఆశిస్తున్నాను".

వేరుశనగ పంట తుది అంచనా

1959-60 లో పంట విస్తీర్ణం, దిగుబడి హెచ్చు

న్యూఢిల్లీ, మార్చి 15

1959-60 వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన వేరుశనగపంట తుది అంచనా ప్రకారం జరుగుతున్న సంవత్సరంలో 15,305,000ఎకరాలలో యీ పంట వేయబడిందనీ, దిగుబడి 4,390,000 టన్నులు వుంటుందనీ తెలుస్తోందని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ తాలూకు ఆర్థిక, గణాంక శాఖ డైరెక్టరేటు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అందులో యింకా యీ వివరాలున్నాయి: 1958-59 లో కొద్దిగా సవరించిన అంచనా ప్రకారం 14,575,000 ఎకరాలలో యీ పంట వేయబడింది. వేరుశనగ దిగుబడి 4,812,000 టన్నులు. అంటే 1959-60 లో అంతకుముందు సంవత్సరంలో కంటే పంట విస్తీర్ణం 7,30,000 ఎకరాలు (5 శాతం) దిగుబడి 422,000 టన్నులూ (8.8 శాతం) హెచ్చిందన్న మాట.

జరుగుతున్న సం॥లో దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ యీ పంట విస్తీర్ణం హెచ్చింది. దానికి కారణం విత్తు కాలాలలో తోడ్పడ్డతీరిన స్థితులు అనుకూలముగా వుండడమే.

సమిష్టికాలంలోదిగుబడి ముఖ్యంగా బొంబాయి, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోనే తగ్గింది. దానికి కారణం మొక్క పెరిగే కాలంలో అతివృష్టి.

ఆంధ్రప్రదేశ్‌లో 1958-59లో కొద్దిగా సవరించబడిన అంచనాల ప్రకారం 2,649 వేల ఎకరాలలో వేరుశనగ పంట వేయబడింది. దిగుబడి 1,003 వేల టన్నులు.1959-60లో తుది అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో వేరుశనగపంట విస్తీర్ణం 2,899 వేల ఎకరాలు. దిగుబడి 978వేల టన్నులు.

అస్సాం, బీహారు,పశ్చిమబెంగాలు, జమ్ము-కాశ్మీరు, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, త్రిపురా, అండమాన్-నికోబార్ దీవులులక్షదీవులుమినికాయ్, అమీన్ దీవులలో పేర్కొనదగినంతగా వేరుశనగ సాగుచేయబడడంలేదు.

నల్గురు సైనికులను రక్షించిన హెలికాప్టర్

వాషింగ్టన్, మార్చి 15

ప

విజయవాడ- హైదరాబాదు డిలక్సు బస్సు

శ్రీ ఉన్నవ

రాజగోపాలకృష్ణయ్య ప్రకటన

హైద్రాబాద్, మార్చి 14

శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య గారిలా ప్రకటిస్తున్నారు:

స్వరాజ్యం లభించిన తరువాత దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి గావించుటకు కాంగ్రెసుప్రభుత్వము, దేశంలోని విశాలంలోనూ పరపతిగల కట్టిల్లా అప్పులు తెచ్చి, ప్రణాళికలు వేసి అహర్నిశములు కృషిచేయుచున్నది- చాలా సంతోషించదగినవిషయము. ప్రభుత్వంవారు ప్రణాళికలు సఫలతనొందుటకు ప్రజలందరుపూర్తిగా సహకరించవలెనని పదేపదే విజ్ఞప్తి చేయుచున్నారు. ఏకార్యమైనను ప్రజలు తమబాధ్యతలను గమనించి పూర్తిగ తోడ్పడినకాని సక్రమముగ నెరవేరజాలవు ప్రభుత్వము. ప్రభుత్వయంత్రాంగముగూడ తమ బాధ్యతను పూర్తిగ గమనించి తాము అక్షరాల ప్రజల సేవకులమనే భావంతో తమ విధ్యుక్త ధర్మమును నెరవేర్చుచు ప్రజలకు ఆదర్శప్రాయమైన మార్గము చూపించినప్పుడేగాని దేశము బాగుపడజాలదు.

పరాయి ప్రభుత్వ మున్నంతకాలం అన్ని అవగుణాలకు అదే కారకారణం మనిమనముమిమర్శిస్తూవచ్చాము. బ్రిటిషు ప్రభుత్వ కాలములో 60 మందికి సీట్లు ఉన్నరైలుబండికి 1500టికెట్లు అమ్మితే ప్యాసింజర్లు రైలులో కూర్చోవడానికి, నిలుచోడానికిగూడ స్థలంలేక రైలుటాపుమీద, ఫుట్‌బోర్డుమీద, రైలుపెట్టెలో ఒకరిభుజంమీద మరొకరు ప్రయాణం చేస్తుంటే అదంతా రైలు కంపెనీవారు తమ లాభము మాత్రమే చూచుకొంటున్నారు గాని ప్రజలసౌకర్యం చూడడంలేదు: ప్రజలను గొర్రెలమందలుగా ఒక పెట్టెలోనికి తోలుతున్నారు. ప్రజలు స్వాభిమానంకోల్పోయి నికృష్ట జీవనం నడుపుతున్నారని మనం విమర్శించాము. కీ.శే. సూరంపూడి శ్రీహరిరావుగారు రైలుపెట్టెలో జనసమ్మర్దం ఎక్కువగా ఉన్నప్పుడు రైలు పెట్టెలో నియమిత స్థానాలకంటె ఎక్కువమంది ఎక్కినప్పుడు గొలుసులాగి రైలునుఆపి ఈ దురంతాన్ని అరికట్టడానికి సత్యాగ్రహోద్యమమును జరిపారు మనమందరము సెభాషనన్నాము. మరిఇప్పుడో అంతకన్నా అధ్వాన్నంగా ఉన్నది. స్వరాజ్యంవచ్చి 12సంవత్సరాలయింది. కాని ఆత్మాభిమానము, ఆత్మగౌరవము ఏకొంచెమో ఇదివరకు ఉన్నదిగూడ మటుమాయమై పోతున్నది ప్రజలలో విద్యార్థులలో గూండాయిజము, క్రమశిక్షణా రాహిత్యము పెరిగిపోవుచున్నవి. దీనిని అరికట్టుటకు ప్రభుత్వము ఉద్యోగస్థులు, విద్యార్థులు, నాగరికులు పూర్తిగ ప్రయత్నం చేసినగాని మనము నిజమైన స్వాభిమానముగల నాగరికులము కాజాలము. దేశము వృద్ధినొందజాలదు సరే దేశములో లంచగొండితనం, ప్రజాపీడనం పెచ్చుపెరిగిపోవుచున్నది. దీనిని అరికట్టటం అసాధ్యంగాగూడ తోస్తున్నది. ఇదిఒక అగాధమైనసమస్య. ఈసమస్యా పరిష్కార మెప్పటికో?

ఇక ప్రస్తుత విషయానికి వస్తాను మన ఆంధ్రప్రదేశ ప్రభుత్వము బస్సు రవాణాను జాతీయంచేసి, చేస్తూ ప్రజలకు సౌకర్యములు కలుగజేయ పూనుకొన్నది చాల సంతోషము. రైళ్ళు సమయానికి బయలుదేరటంలేదు. బయలుదేరినా నిర్ణీతసమయానికి, నిర్ణీత స్థలానికి చేరటంలేదు. స్వరాజ్యంవచ్చిన తరువాత ప్రయాణీకులందరి అనుభవంలో ఉన్న విషయమేఇది. జాతీయం చేసిన బస్సులైనా సమయానికి చేరగలవని, ప్రయాణ సౌకర్యం కలుగునని ఆశించాము. ఇందులో కూడ అప్పుడే ఆలస్యం, అసౌకర్యం ప్రారంభమైనవి.

మార్చి 1కటవ తేదీన విజయవాడ నుండి ఉదయం 7-30గంటలకు బయలుదేరవలసిన డీలక్సుబస్సు 7-35లకు స్టేషనుకువచ్చింది. ఆలస్యానికి కారణమేమని విచారించగా ఆయిల్ పోయించేగుమాస్తాగారు రాలేదని కండక్టరుగారు సెలవిచ్చారు. బస్సు రాకముందు టికెట్లు ఇస్తారేమోయని విచారించగా బస్సువస్తేనేగాని టికెట్లు ఇవ్వమన్నారు. బస్సు రాగానే కండక్టరుగారిని హైదరాబాదుకు టికెట్టుఇవ్వమని కోరగా బస్సులో ఎక్కితేగాని టికెట్టు ఇవ్వమన్నారు.

బస్సులో 35సీట్లు మాత్రం ఉన్నవి. వాడు ప్రయాణీకులు సుమారు 45, 50వరకు ఉన్నారు సరే కుస్తీపట్టి బస్సులోకి 40మంది ఎక్కారు బస్సులో ఎక్కినంతమాత్రాన లాభమేముంది? మరలబయలుదేరినొకరు పెట్టుకొంటూ బస్సు సీట్లల్లో కూర్చొనగలగాలి. సరే 5,6 మంది సీట్లు లేక నిలబడిపోయినారు. ఇంతలో కండక్టరువచ్చి నిలబడినవారిని ముందుకిగమన్నాడు. సీట్లలో కూర్చున్నవారికి టికెట్లు ఇస్తామన్నాడు కాని తీరా ఈ కుస్తీలో గెలుపు పొందినవారికి సీట్లలో కూర్చొన్న అందరికీ టికెట్టులు లభించలేదు. ఎందుకంటే అందు 5 సీట్లు ముందుగనే రిజర్వు చేయబడినవట. రిజర్వు చేయబడిన 5 సీట్లను ఖాళీ చేయమన్నారు. ఆ 5 సీట్లల్లో ఇద్దరు మాత్రం రిజర్వు చేయించుకొన్నవారే, మిగిలిన ముగ్గురు ఇంకా రాలేదు. కండక్టరుగారు టికెట్లు ఇవ్వడం మొదలు పెట్టారు 8 గంటలయినా ఆ రిజర్వు చేయించుకొన్న ఆ ముగ్గురు రాలేదు. ఒక ప్రయాణీకుడు తాను తప్పనిసరిగా హైదరాబాదు వెళ్ళవలసిన పని ఉందనీ, టికెట్టు ఇప్పించమని ప్రాధేయపూర్వకంగా అడగగా కండక్టరు కనికరించి ఒక టికెట్టు ఇచ్చినాడు. రెండు సీట్లు ఖాళీగానే ఉన్నవి. 8 గంటల 5 నిమిషములకు బస్సు బయలుదేరినది. మిగిలినవారు మిగిలిపోయారు. ఇదీ వరస.

మనకు స్వల్ప విషయములుగా కనుపించే విషయాలన్నిటినీ మహత్తర విషయములుగా భావించి గాంధీజీ మన దేశమును ప్రజలను సర్వతోముఖాభివృద్ధి గావించుటకు కృషిచేశారు, బస్సుటికెట్లు తీసుకొనడం, ప్రయాణం చేయడం ఈ పై సంఘటనలు స్వల్పంగానే గోచరించవచ్చును. కాని ఈ స్వల్ప విషయాలనే మనము సరిదిద్దుకొనలేనిచో పెద్ద విషయాలను అసలే పరిష్కరించుకోలేము. ప్రస్తుతము నేను పై వివరించిన ఇబ్బందులను తొలగించుటకు డబ్బు ఖర్చులేని సక్రమ వ్యవస్థ ఏర్పరచుటకు ఎందుకు ప్రయత్నింపకూడదు?

1. బస్సు బయలుదేరుటకు రెండు గంటల ముందుగనే బుకింగు ఆఫీసులో టికెట్లు అమ్ముటకు ఏర్పాటు చేయవలెను.

2. నియమిత సంఖ్యగల టికెట్లు అమ్మకమయిన తరువాత ప్రయాణీకులు ఆ బస్సుకు ప్రయాణము మానుకొని రైలులో వెళ్ళుటకో లేకమరొక బస్సుకో వెళ్ళుటకు ఏర్పాటు చేసుకొనుటకు వీలుండును. అంతేగాని బస్సు బయలుదేరే వరకు టికెట్టు దొరుకునో లేదో అనే సందిగ్ధావస్థలో ఉండవలసిన అవసరము ఉండదు; కుస్తీలో గెలువగలమో లేదో అనేభయము ఉండదు. ఈ అసౌకర్యమును ఈఏర్పాటువల్ల వెంటనే తొలగించవచ్చు.

3. సీటు రిజర్వేషనుకు 44 నయాపైసలు మాత్రము వసూలు చేస్తున్నారు. పోతే 44 నయాపైసలే గదా అని ప్యాసింజర్లకు సీట్లు రిజర్వు చేస్తున్నారు. రిజర్వు చేయించిన టికెట్లు మరొకరికి అమ్ముటకు వీలు లేదుగదా; మిగతా ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుచున్నది. బస్సుకు ఆదాయము 44నయాపైసలు మాత్రమే వస్తున్నవి. మిగిలిన సీట్లు దండుగ అవుతున్నవి. కనుక టికెట్లు కొన్నవారికే రిజర్వేషను ఉంచుట అవసరము. అందువల్ల రిజర్వుడు చేయించుకొన్నవారు రానిచో మరొక ప్యాసింజరు ఆ బస్సులో వెళ్ళుటకు అవకాశము లేకపోవుట మాత్రము జరుగును. కాని బస్సుకు పూర్తిటికెట్టు చార్జీలు ముట్టును. రిజర్వు చేయించుకొనేవారు గూడ జాగ్రత్తగా ఆలోచించుకొనే రిజర్వు చేయించుకొందురు

4 బస్సులలో పొగ త్రాగకూడదు అనివ్రాయబడిఉంటుంది. కాని డ్రైవరు, కండక్టరే పొగత్రాగే అలవాటు గలవారైతే బస్సులలో పొగ త్రాగుతుంటారు. సాధారణంగా ఇక ప్యాసింజర్లను పొగ త్రాగకుండా మాన్పించుటెట్లు? కనుక బస్సుడ్రైవర్లను, కండక్టర్లను పొగ త్రాగనివారిని నియమించుట ఉత్తమము. అది యంత సులభసాధ్యముకానిచో చుట్ట, బీడి, సిగరెట్టు అలవాటులేనివారు లభించడం కష్టసాధ్యమైతే కనీసం బస్సులలోమాత్రం వారు పొగత్రాగకప్యాసింజర్లకు మార్గదర్శకులుగా ఉండవలెనని శాసించవచ్చును.

ఈమాత్రం క్రమశిక్షణ, ప్రయాణీకులకు సౌకర్యం కలుగ జేయజాలనిచో మనం ఘనకార్యాలను ఏమి సాధించగలమో దురూహ్యముగా ఉన్నది. రోడ్డు రవాణా శాఖవారు ప్రయాణీకులు నాయొక్క విజ్ఞప్తిని గమనించెదరుగాక యని ఆశిస్తున్నాము.

వికారాబాదు పట్టణ మునిసిపాలిటీపై కేసు

విచారణకు సుప్రీంకోర్టు అంగీకారం

హైద్రాబాద్, మార్చి 15

వికారాబాద్ మునిసిపల్ కమిటీకి వ్యతిరేకముగా ఆ పట్టణ ప్రజలు మరియు పన్నులు చెల్లించేవారు పెట్టుకొన్న రిట్ పిటీషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసినందున దానిపై అపీల్ చేసుకొనుటకు సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషనల్ బెంచి అనుమతించినది.

వికారాబాదు మునిసిపల్ కమిటీ సభ్యుల పదవీ కాలపరిమితి 1959 ఆగస్టు 11వ తేదీతో అయిపోయినదని వరదరాజ్ బాగ్ ఉమర్ బాగ్‌లోని పది ఎకరాల భూమిని ప్రియివేటు వ్యక్తులకు అమ్మే అధికారము మునిసిపల్ కమిటీకి లేదని అక్కడ మునిసిపల్ మార్కెటును నిర్మించాలని అప్పటి కలెక్టర్ల వారన అయి ఉన్నది. ఈ భూమిని విక్రయించకుండా సుప్రీంకోర్టు తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డరును ఇచ్చినది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

హైవేసు శాఖ

టెండరు ప్రకటన

హైదరాబాదు జిల్లాలో, హైదరాబాదు మల్లేపల్లిరోడ్డుపై మైలు 17/0 నుండి 36/0 మైలు వరకూ, ఖాళీ టాపుపై నీలుకోటు వేయుట కొరకు నీలువేయబడిన టెండర్లు నమోదుచేయబడిన కంట్రాక్టర్ల నుండి మరియు ప్రసిద్ధిచెందిన సంస్థలనుంచి, సూపరింటెండింగ్ యింజనీరు పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాదుగారిచే తేది 14-4-60 న సాయంత్రము గం॥ 3-30 వరకు (ఐ. ఎస్. టి) తీసుకొనబడును.

టెండర్లు అదేరోజున సాయంత్రము గం॥ 4-00 (ఐ. ఎస్. టి) లకు తెరువబడును. టెండర్లను పంపునారి యొక్క ప్రతినిధులకు కూడ హాజరుకావడానికి అనుమతికలదు.

క్రమ సంఖ్య	వివరములు	
(1)	కంట్రాక్టు పద్ధతి.	పీసువర్కు కె 2. ఫారము.
(2)	కంట్రాక్టు మొత్తము. వుజ్జాయింపు	రూ. 1,10,000/-
(3)	ప్రథమ ధరావతు సొమ్ము.	రూ. 2,750/-
(4)	పని పూర్తి చేయుకాలము.	ఆరు నెలలు.

టెండరు ఫారములు, స్పెసిఫికేషనులతో సహా. కార్యాలయము పనిచేయు కాలములో తేది॥ 4-4-60 నుంచి తే॥ 11-4-60 వరకు వాటిధర రూ. 11.22 న. పై. అమ్మకము పన్నుతోసహా. ఈ దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయము నందు చెల్లించినచో అమ్మబడును.

ప్రథమ ధరావతు సొమ్మును ఎక్జిక్యూటివ్ యింజనీరు రోడు డివిజన్ హైదరాబాదు పేరిట కిందిపద్ధులను అనుసరించి ట్రెజరీలో కట్టవలెను.

Major Head: P Deposit & Advances- P II Depositnot bearing interest.

Minor Head: Other Deposits on accounts of departmental a Judicial Deposits. Civil Deposits- Revenue Deposits Earnest money Deposits on behalf of the Executive Engineer P. W. D. Road Division Hyderabad and the duplicate challan appended to the tender.

టి. వీర్నాధరాయి

సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాదు.



డిస్ట్రిబ్యూటర్స్:

గణేశ్ మెడికల్ హాల్ (ఏజన్సీస్)

సుల్తాన్ బజార్, హైద్రాబాద్,

గ్రామ్స్: కెమిస్ట్సు - ఫోన్: 5440.

రేడియో కార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

1960 మార్చి 17 గురువారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ.కె.), కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె.వా, 7-15 విజయవాడవలె 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, కూలిబత్తెం, నాటిక విజ్ఞాన తరంగిణి, సినీగీతి(కె),1.00 స్త్రీలకార్యక్రమము (ఉర్దూ), 1-30 వి. హెచ్. సత్యనారాయణ: సుగమ్‌సంగీత్ 1-50 తె.వా, 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉ.వా, 2-20 హైదరాబాద్ బి. వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాఠీ శ్రోతలకు 7-00 తె. వా, 7-15 కవ్వాలీ 7-30 చరిత్ర యేలా సాగివుండేదో: రామరాయలు తల్లికోటగెలిస్తే ప్రసంగము 7-40 విరామ సంగీతం 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి కేలే) 8-30 (ఢిల్లీ నుండి కేలే) 8-40 విరామసంగీతము(కె), శ్రీం గురుశాస్త్రి కుష్తాపూర్‌కర్: ఖయాల్ దుర్గ, పండరినాథ్: తబ్లా 9-00 ఆం. వా, 9-15 ఉ.వా. 9-30 జాతీయ రూపక కార్యక్రమము, మోటారు కార్ల పరిశ్రమ (తెలుగు) 10-00 శ్రీం దూశాస్త్రి కుష్తాపూర్‌కర్: ఖయాల్ డర్బారీకానడ పండరినాథ్: తబ్లా 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 కృష్ణాబాయ్ హరిదాస్ 1-30 హైదరాబాదు ఎ వలె 2-00 కృష్ణాబాయ్ హరిదాస్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థులకార్యక్రమము, కోళ్ల పెంపకం: ఇజ్జత్‌నగర్ పరిశోధనకేంద్రం ప్రసంగము, పురాణ కాలక్షేపము సి. హెచ్. ఎల్. నరసింహాచార్యులు, వార్తావాహిని, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, అభ్యుదయగేయము, విశేషాలేమిటి? చేయుంగల విన్నపములు 7-30 హైదరాబాదు ఎ వలె 9-00 ఆం. వా, 9-15 సి. రామకృష్ణశర్మ: లలిత్ సంగీత్ 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని, రామదాసు కీర్తనలు: నిలయ విద్వాంసులు 7-00 తె.వా, 7-15 మీర్ ఖాసిమ్‌సాహెబ్: నాదస్వరం, 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం. వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి కేలే) 1-00 షేకు ఖాసిమ్‌సాహెబ్: నాదస్వరం 1-30 బడేగులామ్‌అలీఖాన్(కె), 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాదు ఎ వలె 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి కేలే) 8-30 (ఢిల్లీనుండి కేలే) 8-40 లలిత సంగీతం(కె), 9-00ఆం.వా, 9-15ఫిల్మ్ సంగీతం (కె). 9-30 జాతీయ రూపక కార్యక్రమము మోటారు కార్ల పరిశ్రమ. 10-00 రామ్నాడ్ కృష్ణన్ 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రత్యేక నాగరాష్ట్రవాంఛ

అస్సాం గవర్నర్‌ను నాగ ప్రతినిధివర్గం కలువనున్న వైనం

షిల్లాంగ్, మార్చి 15

ప్రత్యేక నాగ రాష్ట్రము కొరకై సిద్ధము చేయబడిన ముసాయిదా రాజ్యాంగం ఈరాష్ట్రానికై మొకాక్ చాంగ్ కన్వెన్షన్‌లో చేయబడిన తీర్మానాలు అస్సాం గవర్నరు జనరల్ శ్రీ నగేశ్‌కు అంద చేయబడుతవి. వచ్చే నెల 8వ తేదీన 12మంది సభ్యుల నాగ ప్రజల కన్వెన్షన్ ప్రతినిధివర్గము అస్సాం గవర్నరును కలుస్తుంది.

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

కమీషన్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మార్చి15

(పల్లా ఒక్కంటికి 120 పౌండ్లు)

దొడ్డు బియ్యం	61-0-0	62-8-0
నెంబర్లు కొ॥	63 0-0	65-8-0
సాంబర్లు పా॥	75-0-0	80-0-0
కొత్తసాంబర్లు	66-0-0	73-0-0
నూకలు	35-0-0	44-0-0
కరంగల్ సాం. పా॥	87-0-0	83-0-0
కందులుపెద్దవి కొ॥	53-0-0	55-0-0
కందులుచిన్నవికొ॥	44-0-0	49-0-0
మినుములు	53-0-0	54-0-0
సెనగలు	45-0-0	46-8-0
బెల్లం	60-0-0	63-0-0
పెసళ్ళు కొ॥	49-0-0	54-0-0
తెల్లజొన్నలు	46-0-0	47-0-0
పచ్చజొన్నలు	40-0-0	42-0-0
మిరపకాయలు	220-0-0	270-0-0
వసువు	90-0-0	102-0-0
ఉల్లిగడ్డ కొ॥	12-0-0	15-0-0
చింతపండు కొ॥	63-0-0	95-0-0
నల్లవులువలు	37-0-0	38-0-0
తెల్లనువ్వులు	95-0-0	105-0-0
సజ్జలు	41-0-0	44-0-0
పెద్ద కందిపప్పు	75-0-0	79-0-0
చిన్న కందిపప్పు	64-0-0	67-0-0
సెనగపప్పు	54-0-0	55-0-0
పెసరపప్పు	68-0-0	72-8-0
మినుప పప్పు	70-0-0	73-0-0
ఆముదాలు	67-0-0	68-0-0
లంకపిండి	47-0-0	48-0-0
ఇలాతికాయ చి॥	72-0-0	75-0-0
యెర్రి నువ్వులు	97-0-0	103-0-0
యెర్రి బొబ్బర్లు	49-0-0	54-0-0

(12 పౌండ్ల మణుగు)

అల్లం	6-12-0	7-0-0
యెల్లిగడ్డ	5-4-0	6-4-0
పల్కునూనె	19-0-0	
ఆలుగడ్డ	3-8-0	4-0-0

ఈప్రకారం ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

దివి తాలూకాలో కమ్యూనిస్టుల అకృత్యాలు

హైద్రాబాద్, మార్చి 15

కృష్ణాజిల్లా దివి తాలూకాలో కమ్యూనిస్టుల అకృత్యాలు పెచ్చుపెరుగుతున్నవి.

ఈ తాలూకాలో కమ్యూనిస్టుల చర్యల విచారించుటకుగాను ప్రదేశ్ కాంగ్రెసు ఎమ్. ఆర్. అప్పారావు వై. ఎస్. ఆర్. ప్రసాద్ జి. బ్రహ్మయ్య గారలతో ఒక కమిటీ ఏర్పరచినది. ఈ కమిటి పక్షము రోజుల్లోగా ప్రదేశ్ కాంగ్రెసుకు ఒక రిపోర్టును అందచేయగలదు.

చౌ ఎన్ లైతో సంప్రదింపులు

జరుపగూడదని ఆర్. ఎస్. ఎస్. అభ్యర్థన

ఇందోర్, మార్చి 15

అఖిలభారత రాష్ట్రీయ స్వయంసేవక సంఘం జనరల్ కౌన్సిల్ మరియు కేంద్ర కార్యవర్గం ప్రధాని నెహ్రూకు చేసిన అపీల్‌లో చైనా తాను ఆక్రమించుకొన్న భారత భూభాగాల ఖాళీచేయనిది చౌ ఎన్ లేతో సంప్రదింపుల జరుపగూడదని కోరినది. లేనిచో మనదేశ ప్రయోజనాలకు నష్టంవాటిల్లగలదని ఆర్. ఎస్. ఎస్. భావిస్తున్నది.

6 వ సంయుక్త వారము

వాహినీ వారి

రాజమకుటం

తారలు: ఎన్. టి. రామారావు, రాజసులోచన, కన్నాంబ, గుమ్మడి, రాజనాల, పద్మనాభం, వంగర

ప్యాలెస్

హైద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

అలంకార్

సికింద్రాబాద్.

ఆటలు: 2-15, 6-00, 9-30 గం॥

మరియు

మోహన్- నిజామాబాద్.

మార్కండేయ - వరంగల్.

—విజయవిడుదల

(Trupix)

4 వ సంయుక్త వారం

చంద్రికా పిక్చర్స్ వారి

శ్రీకృష్ణ రాయబారం (తెలుగు)

తా॥ రఘురామయ్య, సంధ్య, గుమ్మడి, హేమలత, రాజనాల

రహత్ హైద్రాబాద్. చిత్ర సికింద్రాబాద్.

ఆటలు:- 6-00 మరియు 9-30 గం॥

మరియు లక్ష్మి వరంగల్.

(Trupix) ప్రభాత్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులచే అద్భుతముగా పొగడబడుచున్న ఉత్తమగాథ.

శ్రావ్యమైన పాటలు, సొంపైన నృత్యములతోగల మహత్తర సాంఘికచిత్రము

రఘు టూ పిక్చర్స్

నిత్యకళ్యాణం పచ్చతోరణం

తా: కృష్ణకుమారి, చలం, గుమ్మడి, సి. ఎస్. ఆర్. రమణారెడ్డి, సూర్యకాంతం, సీత, నల్లరామమూర్తి.

రాజేశ్వర్ - సికింద్రాబాదు.

ఆటలు: 6-00, 9-30 గం॥

తదుపరి మార్పు:

సాగర్ హైద్రాబాదు. మార్కండేయ వరంగల్

(Nima) ఉదయశ్రీ రిలీజ్.

2 వ మహత్తర సంయుక్త వారము

శ్రీ సారథి స్టూడియోస్ వారి

కులదైవం

తారాగణం: అంజలీదేవి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ, చలం, రేలంగి.

దీపక్ మహల్- హైద్రాబాద్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

18-3-1960 చిత్రా- సికింద్రాబాదు.

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.

పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాదు.

—నవయుగ రిలీజ్.

(Trupix)

18 వ సంయుక్త వారం

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం (తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, కాంతారావు, ప్రమీల, హేమలత, సూర్యకాంతం.

రాయల్ హైద్రాబాదు. అజంతా సికింద్రాబాదు.

ఆటలు: 2-00, 5-45, 9-30. ఆటలు: 6-00, 9-30.

రామా- (వరంగల్.) పూర్ణా థియేటర్- (విశాఖపట్నం.) హనుమాన్ - రాయ్‌చూర్

(Nima) రాజశ్రీ విడుదల.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 15

ప్రారంభము	32 . 45
ముగింపు	32 . 40

మా జన్మ ఫలించినది

మేముగుడ్లవారిపల్లె, చక్రంపేట పోస్టు, రాజంపేట తాలూకా కడపజిల్లాలో వుంటున్నాము. మా తండ్రి గార్కి బొల్లి వ్యాధి యుండెడిది. మా అక్కగార్కి కరిమేహా ముందేది నాకు 14 సంవత్సరముల వయస్సునందే కరిమేహము సంప్రాప్తించినది మా అక్కగారితోపాటు నేనును అనేక ఆయుర్వేద యింగ్లీషు మందులు 18 సంవత్సరములు సేవించితిని కాని నిష్ప్రయోజనమైనది. ఈ వ్యాధితోనే మా అక్కగారు గతించినారు. ఇదివంశపారంపర్యముగా వచ్చిన వ్యాధి ఇకయిది నివారణ యగుట కల్లయని నిరాశ చెందియుంటిని. దీనికి తోడు నేను గనేరియా వ్యాధిని కూడ గడించుకున్నాను. అది నా నుండి నా భార్యకు కూడ సంక్రమించినది. దీని నివారణకై మా దంపతులు 7 సంవత్సరములు అనేక వ్యయ ప్రయాసలకు లోనై పలువిధములగు చికిత్సలను బడసితిమి. గాని ఫలితము కానక నిస్పృహ చెందియుండగ పెద వాల్తేరులోని శ్రీ యోగాశ్రమమును గూర్చి పత్రికలలో చూచుట తటస్థించినది. వెంటనే బయలుదేరి అశ్రమాధిపతులగు శ్రీ యోగీశ్వరులవారిని దర్శించగ 6 మాసములుండి చికిత్స పొందిన ఆరోగ్యభాగ్యమును బడయుటయేగాక సంతాన ప్రాప్తి కూడా కలుగునని సెలవిచ్చిరి. శ్రీవారి ఆనతి ప్రకారం చికిత్స పొందగ మా వ్యాధులన్నియు తొలగిపోయి ఆరోగ్యభాగ్యము కలుగుటయేగాక మేము ఇంటికి వెళ్ళిన రెండు మాసములకే నా భార్య గర్భవతియైనది. వివాహమైన దాదాపు 10 సంవత్సరములకు 1950 మే 14 వ తారీఖున నా భార్య సుఖముగమగశిశువును ప్రసవించినది. తల్లి, బిడ్డ సుఖముగా యున్నారు. చిరకాలము నుండి దుర్భర వ్యాధులతో కుంగి కృశించి పోవుచున్న మాకు ఆరోగ్యభాగ్యమును సంతాన ప్రాప్తిని కలిగించి మా కట్టి మహోపకారమొనర్చిన శ్రీవారికిజీవితాంతము వరకు కృతజ్ఞులము

ఇట్లు

బి. శంకరనారాయణమూర్తి

గోలకొండ పబ్లికేషన్స్ లిమిటెడ్-హైద్రాబాద్

సర్వసభ్య సమావేశపు నోటీసు

పైకంపెనీయొక్క సర్వసభ్య సమావేశము కంపెనీ రిజిష్టరు కార్యాలయములో 7-4-1960 బుధవారం సా॥ 5 గంటలకు ఈ దిగువ ఎజెండాను చర్చించుటకు గాను ఏర్పాటు చేయబడినదని ఇందుమూలమున కంపెనీ సభ్యులందరికి తెలియజేయడమైనది.

1. 31-3-1959 తో అంతమయిన సంవత్సరపు ఆడిటెడ్ అకౌంట్స్ జాబితాలను పరిశీలించి అంగీకరించుట.
2. 1960 ఆర్థిక సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి వారి ప్రతిఫలము నిర్ణయించుట; ప్రస్తుతము రిటైరగుచున్న ఆడిటర్లు మెసర్స్: రాజారామ్ & కంపెనీ, చార్టెడ్ అకౌంటెంట్స్ తిరిగి ఎన్నికకు అర్హులు.
3. చైర్మన్ అనుమతిన ఏ యితర విషయములైన చర్చించవచ్చును.

గోలకొండ పబ్లికేషన్స్ లిమిటెడ్

తరఫున

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల అనుమతిన,

(సం.) నరోత్తమ రెడ్డి

డైరెక్టర్.

నేటి రాత్రి నేటి రాత్రి

నియోలైట్ ఫిలిమ్స్:

మేడమ్ X Y Z

తా: షకీల, నళినిఖోంకర్, సురేష్, పమ్మి, డేవిడ్, కమర్, పూర్ణిమ, భగ్‌వాన్, ప్రాణ్.

దర్శకత్వం: నానాభాయ్‌భట్.

సంగీతం: చిత్రగుప్త.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

(Trupix) —మెజిస్టిక్ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda PublicationsLtd at the Golkonda Printing Press Hyderabad (A.P)

నగరవార్తలు

లైబ్రరీసైన్సులోసర్టిఫికేటుకోర్సు

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్టుస్ కళాశాలలో ఏప్రిల్ 1 నుండి లైబ్రరీ సైన్సులో 3 నెలల గడువుగల సర్టిఫికెటుకోర్సు నిర్వహింపబడుతుంది.

అభ్యర్థులు హైదరాబాదు హెచ్. యస్. సి. పరీక్షగాని లేక దానితో సమానమయిన మరో పరీక్షగాని మొదటి ప్రయత్నంలోనే నెగ్గి నగటున మార్కులు 35 శాతానికితక్కువగాకుండా పొందివుండాలి.

ప్రవేశఫారాలు మార్చి 14 వ తారీఖు నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రెస్సు డైరెక్టరు కార్యాలయంలో ఆఫీసుపనిచేసేవేళల్లో25నయాపైసలు చెల్లిస్తే లభిస్తున్నాయి.

పొట్టి శ్రీరాములు జయంతి

అమరజీవి పొట్టి శ్రీరాములు 59వ జన్మదినోత్సవ సందర్భంగా నేటి సాయింత్రం 6 గం.కు మహారాజ్‌గంజ్‌లోని శ్రీ సావిత్రి ఉన్నతపాఠశాలలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి అధ్యక్షతలో సభ జరుగుతుంది. మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ ప్రభృతులు పాల్గొంటారు.

వేలేరు పాఠశాలలో స్వయంపరిపాలనాదినము

వేలేరు, మార్చి 15

స్థానిక మాధ్యమిక పాఠశాల విద్యార్థి సంఘము ఆధ్వర్యాన పాఠశాల స్వయము పరిపాలనా దినము 11వ తేదీన జరిగింది. గ్రామ విద్యా విషయక సంఘమువారు పనులు నిర్వహించిన ఈ క్రింది విద్యార్థులకు బహుమాన ప్రదానమునకు అంగీకరించిరి:

కె. తిరుపతిరెడ్డి, బి. శ్రీనివాసరావు, బి రాజేశ్వరరావు, ఎం. లక్ష్మీనారాయణ, సి. హెచ్. మురళీధర్ రెడ్డి, కె. మోడయ్య, ఎ. వెంకటయ్య, ఎ. మల్లయ్య, జి. సరోజని, ఎం. స్వరాజ్యము, కరీమొద్దీన్, సి మల్లయ్య, బి. లక్ష్మి

నవాపేటలో ఆరోగ్యకేంద్రం

నవాపేట, మార్చి 15

నవాపేట గ్రామము మహబూబు నగరము తాలూకాలో చేరినది. ఈ గ్రామములో జడ్‌చర్లజిల్లాకుఆధ్వర్యాన ఆరోగ్య కేంద్రము ఏర్పాటు చేయుటకు నిశ్చయించబడినది. ప్రజలు దీనికై 10000 రూపాయలు నిరాళముగా ఇవ్వడానికికూడా సంసిద్ధులుగా ఉన్నట్లు తెలిసింది.

పిడుగుపడి 5 పశువుల మృతి

ఉరుమడ్ల, మార్చి 15

ఈనెల 6వ తేదీసాయంత్రము ఉరుములతో వానవచ్చి పహాడీషరీఫ్ అను రైతు పశువుల దొడ్డిపై పిడుగుపడి 5 పశువులు మృతి చెందినవి. దాదాపు రూ. 1,500 నష్టమైనవి.

ఆ మధ్య అమెరికావారు కోతితో ప్రయోగించిన రాకెట్ దృశ్యం

రాష్ట్రంలో ఉప్పు కుప్ప తెప్పలుగా ఉండట

అందుకని కొత్తగా ఉప్పు కొఠార్లకు లైసెన్సు లివ్వడానికి కేంద్రం విముఖత

హైదరాబాద్, మార్చి 15

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అవుతున్న ఉప్పునకు తగు మార్కెట్టు కల్పించలేని పరిస్థితి ఉన్న కారణంగా సముద్ర తీర భూములను ఉప్పు కొఠార్లకుగాను కౌలు కివ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరితే కేంద్రం నిరాకరించినట్లు రాష్ట్ర శాసన సభలో నేడు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ కొండావెంకటరంగారెడ్డి తెలిపారు.

శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకాయన జవాబిస్తూ రాష్ట్రంలో ఉప్పు ఉత్పత్తి అధికంగా ఉన్నందున తిరిగి ఉప్పు కొఠార్లకై లైసెన్సు లివ్వబడవని కేంద్రం తెలిసిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు; ఈవిషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు

సి' బాదు నీటి సప్లయి పథకం

పరిశ్రమలు స్థానిక స్వపరిపాలన శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ 1959-60లో పట్టణ నీటి సప్లయి పథకాలకై రు. 68 446 లక్షలు కేటాయించారనీ అందులో సికింద్రాబాదు నీటి సప్లయి పథకానికి రు. 10.270లక్షలు ఆదోని నీటిసప్లయిపథకానికి 10 లక్షలు చేరి ఉన్నాయని తెలిపారు.

శ్రీ ఎం. రాజేశ్వరరావు ప్రశ్నకు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ విధ్యుక్త ధర్మాలను నిర్వర్తించనందుకుగాను ఆంధ్రలో తెనాలి, విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ మున్సిపాల్టీలను; తెలంగాణలో జమ్మికుంట పథకాల కౌన్‌ముసిపాల్టీలను 1956 నవంబరుపిమ్మట రద్దుచేయడం జరిగిందని వివరించారు.

కొత్త గూడెంలో ఫెర్టిలైజర్ల ఫ్యాక్టరీ నిర్వహణకుగాను ఒక కంపెనీ త్వరలోనే నమోదు అవుతుందని ఆయన మరోప్రశ్నకు జవాబిచ్చారు.

రాయలసీమ పవర్ సిస్టం

రాయలసీమ పవర్ సిస్టంక్రింద 39500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందనీ ఇప్పుడు మంజూరైన స్కీములకు పరిశీలింపబడిన స్కీములకు యీవిద్యుచ్ఛక్తి సరిపోతుందనీ పి. డబ్ల్యు.డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ ఎన్. సి. శేషాద్రికి తెలియజేశారు. మురిడి (రు.104800), గొడిసెలపల్లి (రు. 316400), వస్సాగూడెం (రు. 189600): రంగసముద్రం(రు.146400) గ్రామాలకు విద్యుచ్ఛక్తి పథకాలు మంజూరయ్యాయనీ మొదటి పథకం యీయేడు మిగిలినది 1960-01 లోను చేపట్టబడుతాయనీ కూడా ఆయన అన్నారు.

జాతీయ రహదార్లు

అఖిలభారత రహదార్ల అభివృద్ధి ప్రణాళికక్రింద జాతీయ రహదార్లుగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణ, వెల్లూరు, కడప, అనంతపురం, ఆదిలాబాదు, గుంటూరు, కర్నూలు, హైద్రాబాదు, నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని 1089 మైళ్ల పొడవుగల రహదార్లు ప్రతిపాదించబడ్డాయని శ్రీ ధర్మభిక్షం ప్రశ్నకు మంత్రి శ్రీఅల్లూరి జవాబిస్తూ తెలిపారు. హైద్రాబాదు- విజయవాడ రోడ్డు యీవరకే 9 వ జాతీయ రహదారిగాఉన్న పోలాపూర్- హైద్రాబాదు రోడ్డులో భాగమని విజయవాడ-మచిలీపట్నం రోడ్డును మూడవ ప్రణాళికలో జాతీయ రహదారిగా మార్చాలని కేంద్రాన్ని కోరామని కూడా ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఋణం

ఆంధ్రప్రదేశ్ ఋణం (1971) క్రింద శ్రీకాకుళం జిల్లాలోని వివిధ తాలూకాలనుండి రు. 346.200 సమకూడినట్లు అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి శ్రీ ఎన్. రాములుకు తెలియబరిచారు.

గండ్ల మరమ్మతుల కృషి

శ్రీకాకుళంజిల్లాలో గండ్ల మరమ్మతులకై 1958లో రు. 1118500 కేటాయించబడినట్లు శ్రీ ఎం. సత్యనారాయణకు డిప్యూటీ ముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి జవాబిచ్చారు. మొత్తం 1014 గండ్లలోను 1959 నవంబరునాటికి 793 గండ్లు మరమ్మతు చేయబడ్డాయి.

లఘుపరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ శ్రీ ఎం. రాజేశ్వరరావుప్రశ్నకు జవాబిస్తూ పారిశ్రామిక సహకార సంఘాల్ని సహకార శాఖ నుండి పరిశ్రమల శాఖకు మార్చినతదుపరి 467 సహకార సంఘాలు నమోదయ్యాయని చెప్పారు. 1959 నవంబరునాటికి నమోదు కావడానికి మిగిలిఉన్న సంఘాలు 77. వీటిలో 13 చర్మకార పారిశ్రామిక సహకార సంఘాలు.

59-60లో వయోజనవిద్యబడ్జెట్

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు శ్రీ మహేంద్రనాథ్ ప్రశ్నకు జవాబుగా 59-60లో వయోజనవిద్య క్రింద రు. 168000 ఆంధ్ర ప్రాంతానికి రు. 76800 తెలంగాణకు కేటాయించారనీ బ్లాకుల అధీనంలోఏర్పడిన వయోజనవిద్యా కేంద్రాల ఖర్చు ఆ బ్లాకులే భరిస్తాయనీ ఉభయ ప్రాంతాల సిలబస్‌ను ఏకీకరించడానికొక కమిటీ వేయబడి ఉందనీ తెలంగాణా ప్రాంతంలో వయోజన విద్యారంగంలో ఉపాధ్యాయుల శిక్షణకొక కేంద్రం తెరువాలనితలపోయబడుతున్నదని తెలియజేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ

రోడ్‌పై నల్లకుంటవద్ద నిర్మించబడిన శంకర మందిరంలో బుధవారము మార్చి 16 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు ఏప్రిల్ లో నగరానికి విచ్చేస్తున్న శృంగేరీశారదాపీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య స్వాగతసన్నాహాల నిమిత్తం సమావేశంఏర్పాటైంది.

వ్యవసాయ, కార్మిక శాఖామంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డి,

16-3-1960వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి జడ్చెర్ల, బిజ్నేపల్లి మీదుగా వనపర్తి వెడతారు. శ్రీరంగపురం, సరళా సాగర్ కూడ పర్యటించి, 17-3-60 మధ్యాహ్నం 12 గంటలకు హైద్రాబాద్‌కు చేరుతారు.

రాష్ట్రం వెలుపలకు ధాన్యం అక్రమ రవాణా నిరోధం

ఈవారంలో కట్టుదిట్టాలు చేయనున్నట్లు ఆహారమంత్రి ప్రకటన

విజయవాడ, మార్చి 15

"మన రాష్ట్రంలోనించి అక్రమంగా ఆహార ధాన్యాలు. బియ్యం రవాణాచేయడాన్ని అరికట్టేందుకు తగిన కట్టుదిట్టాలు ఒక వారంరోజులలోగా చేయనున్నామని" రాష్ట్ర ఆహారవ్యవసాయమంత్రి గత వారములో ఇక్కడ విలేకరులతో ప్రసంగిస్తూ చెప్పారు.

సంఘంలో సభ్యులు కాని మిల్లర్లు, కమీషన్ ఏజంట్లు, ఇతర బియ్యము వ్యాపారస్తులతో ఆయన ప్రత్యేక చర్చలు జరిపారు. తాము తీసుకొనబోయే చర్యలవల్ల రాష్ట్రంలో ఆహార ధాన్యాల ధరలు కొంచం తగ్గుముఖం పట్టగలవనే ఆశను వ్యక్తం చేశారు. ఈ చర్యకుగాను కలకత్తా బొంబాయిలకు పోయే మార్గాల సరిహద్దులలో మామూలు పోలీసులకు బదులు "గూర్ఖా" దళాన్ని నియమించాలని యోచిస్తున్నట్లు కూడా మంత్రి చెప్పారు,

ఆహార కొరత వచ్చే నెలలలో 50 వేల టన్నులబియ్యాన్ని ఐచ్ఛికముగా సరఫరాచేసేందుకు మిల్లర్లు ముందుకు వచ్చారనీ, ఇది "బఫర్" నిల్వ క్రింద ఉపయోగించడానికి వీలు కలుగుతుందనీ ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చే 25 వేల టన్నులకుగాను 5 వేల టన్నులు తమకుచేరిందనీ సివిల్ సప్లయిల డైరెక్టర్ శ్రీ జి. రామమూర్తి త్వరలో ఆరాష్ట్రానికి వెళ్ళుతున్నారనీ శ్రీ రామచంద్రా రెడ్డి చెప్పారు. ఆహారధాన్యాల నిలవలను ఎక్కువగా పెంచేందుకు గోడవున్‌ల కొరతఉన్నదని ఆయనన్నారు. ఆహార ధాన్యాల ధరలు విపరీతముగా పెరిగిపోవడానికి ప్రజలు చౌకధర దుకాణాలలోగాక బైట మార్కెట్టులో ఎక్కువగా కొనుక్కోడానికి అలవాటు పడటము ఒకకారణంగా జంట నగరాల అనుభవంలో కనిపిస్తున్నదనీ, ధరలు ఉత్పత్తిదారునికి తదితరులకూ కూడా లాభదాయకంగా ఉండాలనీ ఎరువులు, వ్యవసాయపనిముట్లు కార్మికుల కూలీల పెరుగుదలకూ ఈ ఆహార ధాన్యాల పెరుగుదలకూ సంబంధము ఉన్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారముతో ఈసమస్యను పరిష్కరించుకోవలసి ఉన్నదనీ శ్రీ రెడ్డి చెప్పారు. రైతులకు ఆహార ధాన్యాల మీద బ్యాంకులు అప్పులివ్వడం ఆపినందువలన పెద్దగా కలిసివచ్చేదేమీ ఉండలేదనీ, వారికి ఎక్కువ మొత్తాలు ఇతరత్రా దొరుకుతున్నవనీ, 90 కోట్లకు గాను బ్యాంకులిచ్చేది 8.4 కోట్లు మాత్రమేననీ ఇవిగాక సహకార బ్యాంకులు ఇచ్చేది 1.3 కోట్లు ఉంటుందనీ ఆయన చెప్పారు.

ఈసమావేశంలో సివిల్ సప్లయిస్ డైరెక్టరు కూడా పాల్గొన్నారు.

పంచదార కోటా 700 టన్నుల పెరుగుదల

ఆంధ్రప్రదేశ్‌కు ఇదివరకు వున్న 7000 టన్నుల కోటాను 7,700 టన్నులకు కేంద్ర ప్రభుత్వం పెంచినదని ఆహారమంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డి నేడిక్కడ చెప్పారు. దానివల్ల పండుగలకు ప్రత్యేక కోటాలు విడుదలచేయ వీలుకలుగుతుందని కూడ ఆయన అన్నారు.

కృష్ణా జిల్లా పశుప్రదర్శనం

కృష్ణాజిల్లా సాంవత్సరిక పశు ప్రదర్శనం ఈ ఏడాది వీరంకిలాకులో మార్చి 29,30 తేదీలలో జరుగుతుంది. ఆ సందర్భంలో వీరంకిలాకు, దాని పరిసర గ్రామాల రైతులుఇచ్చిన విరాళాలతో కట్టబడిన రు. 40 వేలు ఖరీదు చేసే భవనంలో ఏర్పాటైన పశువుల ఆస్పత్రిని కూడా ప్రారంభిస్తారు.

పందుల బెడద తొలగింపునకు పక్షం రోజుల వ్యవధి

ఈ పట్టణంలోని సూకరాల బెడదను తొలగించడానికి ఒక పక్షం రోజులలో కృషిచేయగలనని ప్రత్యేకాధికారి శ్రీ అజిత్‌సింగ్ గత వారంలో జరిగిన రోటరీ సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు. పందులను తొలగించడానికి వాటి యజమానులను ప్రకటించడం లైసెన్సులేని వాటిని పట్టుకుని చంపివేయడం ద్వారా ఈ పని జరుగగలదని ఆయన అన్నారు.

పురపాలక సంఘం వారు 1958 వ సంవత్సరంలో పందుల బెడదను తొలగించడానికి తీర్మానించారు. కాని పందుల యజమానులు హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలుచేసి దాన్ని అమలు జరపకుండా తీర్పు తెచ్చుకున్నారు. ఇటీవల ఆ "స్టే" ఉత్తర్వులు రద్దు అయినట్లు తెలిసింది. పట్టణంలో పందులు కొన్నివేల సంఖ్యలో వున్నాయి అని తెలుస్తున్నది.

(స్వ. వి.)

కోనాయ గండి రిజర్వాయరు శంకుస్థాపన

దేశపునర్నిర్మాణ కృషికై

మంత్రి శ్రీ అల్లూరి ఉద్బోధ

కోనాయగండి (కృష్ణా జిల్లా), మార్చి 15

"దేశపునర్నిర్మాణ కార్యక్రమంలో ప్రజలంతా ఉడుతాభక్తినిజాల్గొని దేశసంపద పెంపుకు ఇతోధికంగా కృషిచేయాలని" రాష్ట్రప్రజల్కువర్క్సు శాఖమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు 18వతేదీ ఉదయం విజయవాడకు 80 మైళ్ళ దూరంలో దుగ్గిరాలపాడు గ్రామ సమీపాన గల కోనాయగండి రిజర్వాయర్‌కు శంకుస్థాపనచేస్తూ అన్నారు. విద్యాశాఖ మంత్రి శ్రీ బలుసు ప్రభాకర పట్టాభిరామారావు అధ్యక్షత వహించారు. పబ్లిక్ వర్క్సు ప్రధాన ఇంజనీరు శ్రీ ఎ. ఆర్. వెంకట్రామన్ మంత్రులకు స్వాగతం చెప్పారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ సి. కృష్ణారెడ్డి పథకము వివరాలు చెప్పారు.

తర్వాత శాసనసభ్యులు కాకాని వెంకటరత్నం, పేటబాపయ్య, వెల్లంకి విశ్వేశ్వరరావుగార్లు కృష్ణాజిల్లాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయ వల్సిందిగానూ చిన్నచిన్న నీటివనర్ల వధకాలను అమలు జరుపవల్సిందిగానూ కోరారు.

శ్రీ రాజు తనప్రసంగంలో రాష్ట్రములోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషిచేస్తానని ఆ పథకాల అమలుఅనేది పార్టీ వివక్షత లేకుండా దేశాభివృద్ధి ప్రజాశ్రేయస్సు దృష్ట్యానూ ఆ పథకం అమలు జరిగినప్పుడు వచ్చేలాభం అంచనా చూసే అమలుజరుపగలమన్నారు.

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు తన అధ్యక్షోపన్యాసంలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శంకుస్థాపన చేసినచోట గంగపుట్టుకువస్తుందనీ ఆయన స్వార్థత్యాగిఅనీ పేర్కొని ప్రజలను కష్టపడి పనిచేసి ముందు తరాలవారి శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి. సుబ్బారావు అభినందనలు తెల్పారు.

అఖిలభారత తెలుగు రచయితల మహాసభ

మే 6, 7, 8, 9 తేదీల్లో

హైద్రాబాదులో

హైద్రాబాద్, మార్చి 15

అఖిలభారత తెలుగు రచయితల మహాసభను మే 6, 7, 8, 9 తేదీల్లో జరుపడానికి నవ్యసాహితీ సమితి నిర్ణయించింది.

ఆహ్వానసంఘ కార్యవర్గం ప్రథమ సమావేశం 9వ తేదీన వై.ఎం.సి.ఎ లో సికింద్రాబాద్ మేయర్ శ్రీ శిర్నాం సత్యనారాయణ అధ్యక్షతన జరిగినప్పుడు పైతేదీలు నిర్ణయించబడ్డాయి.

ఆహ్వాన సంఘాధ్యక్షులుగా ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య వ్యవహరిస్తున్నారు. కార్యవర్గంలోని ఇతరులు వీరు: ఉపాధ్యక్షులు- బోయి భీమన్న, శిర్నాం సత్యనారాయణ, కల్లూరు సుబ్బారావు, ఎం. ఆనందం, దేవులపల్లి రామానుజరావు, ఎన్. సి. ఎస్. వెంకటాచారి, ఎం. రఘురాం కె. లక్ష్మీరఘురాం, ప్రధాన కార్యదర్శి: పోతుకూచి సాంబశివరావు, కార్యదర్శులు: వి. నరసింహారావు, టి. వి. భద్రిరాజు. జె. బాబు రెడ్డి, ఆర్. ఎస్ శాస్త్రి, ఎ. కె. ఛాయాదేవి, కోశాధిపతి: వి. ఎస్. హరి.

అఖిలభారత తెలుగు రచయితల ప్రథమ మహాసభల సందర్భంలో ప్రతినిధులుగాచేరే రచయితలగూర్చి ఆంగ్లములో సంగ్రహపరిచయసంపుటి వెలువడుతోంది.

ఈ సంపుటిలో ప్రతి తెలుగు రచయితగూర్చివ్రాయవలెనని సంకల్పించబడింది. ప్రతినిధిగా చేరుటకు రుసుము రూ. 5 ప్రతి తెలుగు రచయిత తన రుసుముతో బాటు ఒక ఫొటో. తన వయస్సు, చిరునామా, సాహిత్యకార్యకలాపాల సమీక్ష వివరాలుపంపి సహకరించాలని నవ్యసాహితీ సమితి కోరుతున్నది.

హిమబొలి శిఖరం

ఖాట్మండు, మార్చి 15

26 వేల అడుగుల ఎత్తుగల హిమజబొలి శిఖరాన్ని ఎక్కుటకు ఒక జపాన్ పర్వతారోహక బృందానికి నేపాల్ విదేశాంగశాఖ కార్యాలయం అనుమతి ఇచ్చినది.

శ్రీ ద్వారం నరసింగరావు నాయుడు మృతి

ఏలూరు, మార్చి 15

సుప్రసిద్ధ వయొలిన్ విద్వాంసులు, విజయనగర సంగీతకళాశాల ప్రధానాచార్యులు శ్రీ ద్వారం నరసింగరావు నాయుడు యీనెల 11వతేదీన పిన్న వయస్సునానే దివంగతులైనవార్త విని ఏలూరు శ్రీ త్యాగరాజ గానసభవారు సంతాపం వెల్లడించారు.

వయొలిన్ విద్వాంసులుగా సంగీత కళాశాల ప్రధానాచార్యులుగా, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటకఅకాడమీ సభ్యులుగా, ఆంధ్ర విశ్వవిద్యాలయ బోర్డు ఆఫ్‌స్టడీస్ సభ్యులుగా. సంగీతమునకు శ్రీ నాయుడు చేసిన సేవ ప్రశంసనీయమైనది.

భద్రాద్రిదేవాలయ పునరుద్ధరణకు 2లక్షల వసూలు

సోపానపంక్తినిర్మాణంప్రారంభం

విజయవాడ, మార్చి 15

భద్రాద్రిలో వేంచేసియున్న శ్రీరాములవారి దేవాలయ పునరుద్ధరణ కొరకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళి అధ్యక్షతన ఏర్పడిన సంఘంయొక్క ఉద్దేశ్యాలు వివరించడానికి యీనెల 18న జూబిలీ కల్చరల్ హాలులో పుర ప్రముఖుల సమావేశం జరిగింది. శ్రీ కల్లూరి చంద్రమౌళి ఈసభలో ప్రసంగించారు. సమావేశకర్త శ్రీ మాజేటి రామమోహనరావుస్వాగతంచెప్పారు శ్రీ గోకరాజు సుబ్బరాజు అధ్యక్షత వహించారు. శ్రీ చంద్రమౌళిమాట్లాడుతూ ఇలాఅన్నారు."నవీనకాలంలో నాస్తిక వాదానికి భౌతికవాదానికి అక్కడక్కడా కొంత ప్రచారంవస్తున్నది సహజంగా మానవుడు బాగుపడాలన్నా, సంఘం బాగుపడాలన్నా ఆస్తికత్వం పోషింపబడాలి. ధర్మం, సత్యం నిర్వహింపబడాలి. దేవాలయాలు హృదయవికాసాన్ని కల్గించడమేగాక మనకళల పొన్నత్యాన్ని మనకు తెలుపుతూ వుంటయి.

దక్షిణాదిన దేవాలయాలను ఎక్కువగా పోషిస్తున్నారు. భక్తులకు ఎల్ల సౌకర్యాలు కల్గుతూవున్నయి.

శ్రీ పైడిలక్ష్మయ్య (దేవాదాయ కమీషనర్) మాట్లాడుతూ సీతారాములవారి దేవాలయానికి విరాళాలివ్వటం పవిత్రకార్య మన్నారు. ఇప్పటికి 2 లక్షలు దాకా వసూలయింది. రామాలయంలో మెట్లు నిర్మించే పని ప్రారంభించాం. సభలో విరాళాల సేకరణకు ఒక సంఘం ఏర్పాటు చేశారు.

(స్వ. వి.)

రాష్ట్ర ఆర్థిక మంత్రి ఢిల్లీ ప్రయాణం

హైద్రాబాద్, మార్చి 15

ఆర్థిక శాఖా మంత్రి, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనటానికి 18-3-60 వ తేదీ మధ్యాహ్నం 2-35 గంటలకు బయలుదేరి విమానములో ఢిల్లీవెడతారు. తిరిగి 21-3-60 వ తేదీ మధ్యాహ్నం 2-10 గంటలకు హైద్రాబాదుకు వస్తారు.

విద్యా శాఖామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు 19-3-60వతేదీ రాత్రి 10-15 గంటలకు బయలుదేరి కర్నూలువెళ్ళి తిరిగి 20-3-60వ తేదీ రాత్రి 8-35 గంటలకు హైద్రాబాదు చేరుకుంటారు.

అమెరికా రాకెట్ ప్రయోగం

కేప్‌కెనవరాల్, మార్చి 12: అమెరికానిన్న 90 పౌన్లబరువైనరాకెట్‌ను సూర్యుని సమీపానికి ప్రయోగించినది. ఇంతవరకూ యింత శక్తివంతమయిన రాకెట్‌ను ప్రయోగించి ఉండలేదని తెలుస్తున్నది.

మధ్య పెన్నార్ రిగ్యులేటరు పథకాలు

ఆంధ్ర ప్రభుత్వం యింకా కేంద్రానికి సూచనలు పంపలేదు

న్యూఢిల్లీ, మార్చి 15

మధ్య పెన్నారు రిగ్యులేటరు నిర్మాణాల పనికి సంబంధించిన దస్తావేజులు ఆంధ్ర కార్యక్రమం ప్రతిపాదనలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుంచి యింతవరకూ భారత ప్రభుత్వానికి రాలేదు. స్థూలంగా చెప్పాలంటే తొలిదశక్రింద అనంతపూరు జిల్లాలోని కోసామనాయన్‌పల్లి గ్రామానికి నైరృతిగా అరమైలు దూరంలో పెన్నార్ నదిమీద మధ్య పెన్నారు రిగ్యులేటరు నిర్మించవలసి ఉన్నది. రెగ్యులేటరు పొడవు 450 అడుగులు. రెగ్యులేటరుకు యిరుప్రక్కలా ఉత్తరపు కాలువ దక్షిణపు కాలువ రెండు కాలువలు ఉంటాయి. రెగ్యులేటర్ పునాదులకోసం నదీగర్భములో మూడింట రెండువంతులు వేడలున్న త్రవ్వకంపని పూర్తి అయింది.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖల ఉపమంత్రి శ్రీ హైమక్ లాల్ హాథీ ఈవాళ లోకసభలో శ్రీ రామిరెడ్డి ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

జంట నగరాలలో మశూచి నివారణా కార్యక్రమం

హైద్రాబాద్, మార్చి 15

జంట నగరాలలో మశూచి నివారణా కార్యక్రమం అసెంబ్లీ హాలులో శాసన సభ్యులకు టీకాలు వేయటంతో నేడు ప్రారంభమైనది. రేపు 16వతేదీ రాత్రి 7-15 గంటలకు హైదరాబాదు పురపాలక సంఘం తరఫున ముషీరాబాదులోని జమ్‌స్టాన్ పురలో బహిరంగసభ. మేయరు అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి, ఆరోగ్యమంత్రి, స్థానిక పరిపాలనమంత్రి ఉపన్యసిస్తారు. ఉపన్యాసాలు ముగిశాక పురపాలకసభ్యులకు టీకాలు వేయటం ఆరంభిస్తారు. 17 తేదీ రాత్రి 7గంటలకు సికింద్రాబాదు పురపాలక సంఘం తరఫున సీతాఫలమండిలో వెల్లోడి ప్రసూతిహాలు ప్రక్కన బహిరంగసభ. మేయర్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి, ఆరోగ్యమంత్రి, స్థానిక పరిపాలనమంత్రి ఉపన్యసిస్తారు. శాసనమండలి సభ్యులకు మార్చి 21, 22 తేదీలందు టీకాలు వేస్తారు.

రాష్ట్రంలో జెర్మనీ విద్యావేత్తల పర్యటన

హైద్రాబాద్, మార్చి 15

జెర్మ